నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
బుధవారం | ఏప్రిల్ 03, 2024 | www.navatelangana.com

ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి

నవతెలంగాణ- బాలానగర్



రాజాపూర్ మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వేడుకలు మంగళవారం నిర్వయించారు. అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు సర్దార్ పాపన్న గౌడ్ బ్రిటిష్ కాలంలో వారితో తెలంగాణ కోసం పోరాటం చేసిన యోధుడని వారన్నారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సోదరులు ఆనంద్ గౌడ్ , నారాయణ గౌడ్ ,కృష్ణయ్య గౌడ్,లక్ష్మీనారాయణ గౌడ్,మల్లేష్ గౌడ్,శేఖర్ గౌడ్, చంద్రకాంత్ గౌడ్,ఉదయ్ గౌడ్ ,రాజేష్ గౌడ్ ,నవీన్ గౌడ్ , గంగాధర్ గౌడ్ ,మహేష్ గౌడ్, శ్రీనుగౌడ్ ,తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిపై అత్యాచారం కేసు నమోదు

నవతెలంగాణ -బల్మూరు

మండల పరిధిలోని కొండనాగుల గ్రామానికి చెందిన మైనర్ బాలికపై అత్యాచారం చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై బాలరాజు తెలిపారు.వివరాల ప్రకారం గత నెల 24న అదే గ్రామానికి చెందిన చింత రాజు. తన పక్కింటి మైనర్ బాలికను బెదిరించి అత్యాచారానికి పాల్పడినట్లు తెలిపారు. ఈ విషయమై మైనర్ బాలిక నాయనమ్మ పార్వతమ్మ మైనర్ బాలిక ఆదోరకంగా ఉండడంతో, ఏమైందని విచారించగా అసలు విషయం ఇలా జరిగిందంటూ వివరించినట్లు తెలిపారు. ఈ విషయమై నాయనమ్మ పార్వతమ్మ మంగళవారం బల్మూరు పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుకున్నట్లు ఆయన తెలిపారు. గతంలో కూడా ఇదే మైనర్ బాలికపై చింత రాజు అత్యాచారానికి పాల్పడినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. నిందితుడు చింతరాజుకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.మైనర్ అమ్మాయిపై అఘాయిత్యానికి పాల్పడడం పట్ల తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఎస్ఎఫ్ఐ అడ్డాకల్ మండల నూతన కమిటీ ఎన్నిక



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

అడ్డకల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన మండల మహాసభ విజయవంతంగా ముగిసింది.11 మందితో ఏర్పడిన కమిటీ అధ్యక్షుడిగా నరేష్ కార్యదర్శిగా జీవరత్నం లను ఎన్నుకున్నట్టు జిల్లా అధ్యక్షులు భరత్ తెలిపారు. మంగళవారం మండల మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యారంగంలోని సమస్యలు పరిష్కరించాలన్నారు. మండలంలో ఒక పాలిటెక్నిక్ కళాశాల డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న ఎంఈఓ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని కోరారు. మండలంలో గురుకుల కళాశాల ఏర్పాటుచేసి మండల విద్యార్థులను దూరప్రాంతాలకు వెళ్లకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు అన్నారు. విద్యారంగంలోని సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఉపాధ్యక్షులుగా నరేష్ సహాయ కార్యదర్శులుగా నాగేందర్, రాకేష్ మండల కమిటీ సభ్యులుగా చరణ్, సందీప్,కరుణాకర్, రాకేష్, అబ్రహం,నవీన్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బాలరాజు కెవిపిఎస్ మాజీ నాయకులు ప్రసాద్ విద్యార్థులు సంతోష్ రాజు సుధాకర్ చంద్రపల్ తదితరులు పాల్గొన్నారు.

ఆడకూతరు పెండ్లికి ఆర్థిక సాయం



నవతెలంగాణ- రాజాపూర్

రాజాపూర్ మండలంలోని తిర్మలపూర్ గ్రామ పంచాయతీలోని నర్సంపల్లి తండాకు చెందిన జరుపుల రాజు నాయక్ కూతురు అనిత వివాహానికి రూ.10 వేల యువసేన సభ్యుల ద్వారా ఆర్థిక సహాయన్ని బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి అందించారు.ఈ కార్యక్రమంలో తిరుమలాపూర్ ఉప సర్పంచ్ శంకర్ నాయక్, నర్సంపల్లి తాండా బీఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ రాజా రామ్ నాయక్, రెడ్యానాయక్, రమేష్ నాయక్, శంకర్ నాయక్, రాజు నాయక్, సురేష్ నాయక్, రాజు నాయక్, తండావాసులు, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

వచ్చేపార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- మహబూబ్ నగర్ జిల్లా ఓబీసీ చైర్మన్ తిరుపతి
- జిల్లా కేంద్రం లో విస్తృత స్థాయి సమావేశం



నవ తెలంగాణ - బాలానగర్

వచ్చేపార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా జిల్లా ఓబీసీ చైర్మెన్ తిరుపతి రాష్ట్ర ఓబీసీ ఉపాధ్యక్షులు పవన్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నేత ఎంపీ వెంకటేష్ చంద్ర కుమార్ గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రం లో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశి చందర్ రెడ్డి గారిని భారీ మెజార్టీ తో గెలుపు కోసం కృషి చేయాలని కోరారు.కేంద్రం లో రాహుల్ గాంధీగ ప్రధాన మంత్రి కావడం మన అందరి ఆశయం దానికి అనుగుణంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పనిచేయాన్నారు. దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. కేవలం పెట్టుబడిదారులకే అనుకులంగా ఉన్నారని గుర్తు చేశారు. జీరో అకౌంట్ తెచ్చిన ప్రతి ఒక్కరి ఖాతాలో డబ్బులు చమచేస్తానని, నేటి వరకు ఒక్క రూపాయి కూడా జమ కాలేదన్నారు. ప్రస్తుతం రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేస్తే దేశం సస్యశ్యామలమవుతుందని వారు అన్నారు.

ఉపాధి కూలీలకు పెండింగ్ బిల్లులు చెల్లించాలి

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహబూబ్ నగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఉపాధి కూలీలకు 3నెలల పెండింగ్ బిల్లులు చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహబూబ్ నగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్ అన్నారు.మంగళ వారం భూత్పూర్ మండల పరిధిలోని వెల్కిచర్ల గ్రామంలో పనిచేస్తున్న ఉపాధి కూలీల దగ్గరకు వెళ్లి ఆయన కూలీలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాల క్రితం వామపక్షాల మద్దతుతో గెలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని తీసుకొచ్చిందని అన్నారు. చట్టం నిర్దేశించిన కనీస వసతులను కూడా అధికారులు కల్పించడం లేదని ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో కనీసం మంచినీటి సౌకర్యం కూడా అధికారులు కల్పించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటివరకు కూలీలకు గడ్డపార, పారా తట్టా తదితర పరికరాలు కూడా అందజేయలేదన్నారు. మెడికల్ కిట్టు తదితర కనీస అవసరాలు కూడా సమకూర్చడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగంలో యాంత్రికరణ పెరిగిన నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కూలీలకు పనులు దొరకడం లేదని ఉపాధి హామీ పథకం అమలులో ప్రతికూలికి సంవత్సరానికి 200 రోజులు పనులు కల్పిస్తూ రోజుకు 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.మూడు నెలల నుంచి చేసిన పనికి డబ్బులు ఇవ్వడం లేదని తక్షణమే అధికారులు స్పందించి చేసిన పనికి కూలీలకు కూలి డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణ గౌడ్ నర్సింహా రెడ్డి ,యాదయ్య ,లక్ష్మితదితరులు పాల్గొన్నారు.

భానుడి భగభగ..

- ప్రజలు విలవిల
- మండుతున్న సూరీడు
- జిల్లాలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు
- ఉక్కిరిబిక్కిరి అవుతున్న ప్రజలు
- నిర్మానుష్యంగా మారుతున్న రోడ్లు

జిల్లాలో ఎండలు రోజురోజుకి పెరుగుతుండడంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఓ వైపు ఎండల తీవ్రత.. మరోవైపు ఉక్కపోతతో అల్లాడిపోతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి పనులకు పోతున్న కూలీల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. అంబటివేలనాటికే భానుడి ప్రతాపం చూసి ప్రజలు భయపడుతున్నారు. అధికార యంత్రాంగం ఆరోగ్యశాఖ అప్రమత్తం చేసింది. పనిచేసే స్థలాలలో నీడ కోసం టెంట్లు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుతున్నారు. ఇప్పటికే అనేక స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి ముఖ్యమైన కోడలు పట్టణ ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజల దాహం తీర్చేందుకు ముందుకు వచ్చారు.



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

జిల్లాలో ఎండలు మండుతున్నాయి. రోజురోజుకూ ఉష్ణోగ్రతలు పెరుగుతుండటంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఓ వైపు ఎండల తీవ్రత.. మరోవైపు ఉక్కపోతతో అల్లాడిపోతున్నారు. ఎండల తీవ్రతకు భయపడి బయటకు రావాలంటేనే ప్రజలు హడలిపోతున్నారు. సోమవారం 42.3 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. దీంతో మధ్యాహ్నం 12 గంటల సమయంలో రహదారులన్నీ నిర్మానుష్యంగా కనిపించాయి. నిత్యం రద్దీగా ఉండే సూర్యమహల్ కూడలి సైతం కర్ఫ్యూ వాతావరణాన్ని తలపించింది. వేసవి ఆరంభంలోనే ఎండల తీవ్రత ఇలా ఉంటే.. ఏప్రిల్, మే నెలల్లో వడగాల్పులు ఎలా భరించాలో అంటూ జిల్లావాసులు ఆందోళన చెందుతున్నారు. భానుడి ప్రతాపంతో మూగజీవాలు విలవిల్లాడుతున్నాయి.



పాఠశాలలకు ఒక్క పూట బడి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు వదలడంతో మిట్ట మధ్యాహ్నం విద్యార్థులు ఇంటికి చేరే లోపు అల్లాడుతున్నారు. ప్రభుత్వం సమయాన్ని కాస్త తగ్గిస్తే విద్యార్థులకు ఎండలు తీవ్రత నుంచి కొంత ఉపశమనం లభించే అవకాశం ఉంది. మధ్యాహ్నం 12 గంటల లోపే జిల్లా కేంద్రంలోని ప్రధాన రహదారులన్నీ నిర్మానుషంగా కనిపిస్తున్నాయి. రాత్రి వేళలో పెంకుటిల్లు అర్బన్ కాలనీలలో ఇరుకుగా ఉండే బస్తీలు నివాసముండే ప్రజలు ఉక్కపోతతో అల్లాడుతున్నారు.రాత్రి ప్రశాంతంగా పండుకునేందుకు ప్రతి ఇంట్లో తప్పనిసరిగా కూలర్లు వాడే పరిస్థితి వచ్చింది. ఇదే అదునుగా తీసుకున్న అసెంబ్లీ ఫిటింగ్ కూలర్ల తయారుదారులు దొరికినంత దోచుకుంటున్నారు. కూలర్లకు గిరాకీ బాగా పెరిగింది. సాధ్యమంతవరకు ప్రజలు ఎండకు బయటికి రావద్దని డాక్టర్లు సూచిస్తున్నారు.ప్రతి ఒక్కరూ ప్రతిరోజు ఆరు లీటర్ల నీళ్లు తప్పక తాగాలని, పరిశుభ్రమైన మంచి నీటిని వాడాలని సూచిస్తున్నారు. నీరసంగా అనిపిస్తే టెంకాయ నీళ్ళు నిమ్మకాయ రసం, ఓ ఆర్ ఎస్ త్రాగాలని సూచిస్తున్నారు. అంత ముఖ్యమైన పనులు ఉంటే ఉదయం సాయంకాలం వేళల్లో చేసుకోవాలని తెలుపుతున్నారు.

అప్రమత్తంగా ఉండాలి....కలెక్టర్

ఎండల తీవ్రత దృష్ట్యా విపత్తు నిర్వహణ ప్రణాళికను సిద్ధం అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో రానున్న వేసవి వడగాల్పుల పరిస్థితులపై తహసీల్దార్లు, ఎంపీడీవోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలను వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ 'వడగాలుల వలన జిల్లాలో ఏ ఒక్కరూ మృతి చెందరాదు. వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలి. ప్రధాన కూడళ్లు, బస్టాండుల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి. విద్యుత్తు అంతరాయం లేకుండా చూడాలి. అగ్నిమాపక శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలి. ఉపాధి హామీ కూలీల కోసం ప్రాథమిక చికిత్స కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలిన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను సరఫరా చేయాలి. ప్రతీ మండలంలో శిబిరాలు నిర్వహించి పశువులకు మేత, తాగునీరు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి' అని ఆదేశించారు. కూలి పనులకు వెళ్లే వారు మధ్యాహ్నం 12 గంటల్లోపు ఇంటికి చేరుకోవాలని సూచిస్తున్నారు.

రైతుల సంతోషమే నా ఆనందం :ఎమ్మెల్యే



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

తై బజారు రద్దు చేయడంతో వీధి వ్యాపారుల, రైతుల మొఖాలలో సంతోషం ఆనందం కనిపిస్తుందని, వారిని చూస్తే నాకు సంతోషంగా ఉందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని 45 వ వార్డు పరిధిలోని కూరగాయల మార్కెట్ లో వీధి వ్యాపారులతో రైతులతో పాటు వినియో గదారులను ఆయన పలకరించారు. తై బజారు రద్దు కావడం తో వీధి వ్యాపారులు రైతులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన వ్యాపారులను అడిగి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ మున్సిపల్ కౌన్సిల్ లో చట్టబద్ధంగా తీర్మానం చేసి, తై బజారు రద్దు చేయడం జరిగిందన్నారు. వీధి వ్యాపారులు చేస్తూ జీవనం సాగిస్తున్న చిరు వ్యాపారుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కృషి చేస్తున్నామన్నారు.మున్సిపాలిటీకి వచ్చే ఆదాయం కంటే పేదవారి ఆత్మ గౌరవం మాకు ముఖ్యం అని ఇన్నాళ్లు తై బజారు పేరుతో వీధి వ్యాపారులు దౌర్జన్యాలకు, వేదింపులకు, అవమానాలకు గురి కావడం తో బాధ పడే వారని, అవన్నీ నిన్నటితో పోయాయని ఆయన స్పష్టం చేశారు. వచ్చే సంవత్సరం లోపు మాడల్ మార్కెట్ గా రూపొందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని మార్కెట్ లో కావాల్సిన మౌళిక సదుపాయాలు వీలైనంత త్వరగా పూర్తి చేసేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. నాన్ వెజ్ వ్యాపారులు తీవ్రమైన ఎండకు అనారోగ్య సమస్యలకి గురి అవుతున్నారని ఆయన దృష్టికి వ్యాపారులు తీసుకుని రావడంతో నాన్ వెజ్ వ్యాపారులకు తాత్కాలిక షెడ్డు ఏర్పాటు చేయాలని వార్డు కౌన్సిలర్ చిన్న ను ఆదేశించారు. అసంపూర్తిగా ఉన్న నాన్ వెజ్ మార్కెట్ ను త్వరలో పూర్తి చేస్తాం అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మెన్ షబ్బీర్ అహ్మద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్‌పి వెంకటేష్ , జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ సాయిబాబా, సీజె బెనహర్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, కౌన్సిలర్ చిన్న, లక్ష్మణ్ నాయక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, అజ్మత్ అలి, జగదీష్, వెంకట లక్ష్మి, అబ్దుల్ హక్, రాజు గౌడ్ ,సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోలీసు అధికారుల సమన్వయ తో విధులు నిర్వహించాలి

- బళ్లారి రేంజ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ అఫ్ పోలీస్ బి.ఎస్. లోకేష్ కుమార్, జోన్-7 జోగులాంబ డీఐజీ ఎల్.ఎస్.చౌహాన్
- పార్లమెంటు ఎన్నికల్లో అంతర్రాష్ట్ర పోలీస్ అధికారులు సమన్వయం



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

రానున్న పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో అంతరాష్ట్ర (తెలంగాణ, కర్ణాటక) సరిహద్దు పోలీసు అధికారుల సమన్వయ తో విధులు నిర్వహించాలని బళ్లారి రేంజ్ ఇన్స్పెక్టర్ జనరల్ అఫ్ పోలీస్ బి.ఎస్. లోకేష్ కుమార్, జోన్-7 జోగులాంబ డిఐజి ఎల్.ఎస్.చౌహాన్, ఐపీఎస్ అన్నారు. మంగళవారం అంతరాష్ట్ర (తెలంగాణ, కర్ణాటక) సరిహద్దు పోలీసుల మధ్య భద్రతా ఏర్పాట్లపై జోన్ 7 జోగులాంబ డిఐజి కార్యాలయం, మహబూబ్ నగర్ నందు నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఐ.జి, డి.ఐ.జి మాట్లాడుతూ తెలంగాణ, కర్ణాటక రాష్ట్ర సరిహద్దు జిల్లాలుగా ఉన్న నేపథ్యంలో పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు ఇరు రాష్ట్రాల సరిహద్దు పోలీసులు సమన్వయంగా పని చేసి, సరిహద్దుల వద్ద పటిష్టమైన భద్రత చర్యలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. జిల్లాలోని సరిహద్దు ప్రాంతాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు మద్యం,నగదు.నియంత్రణ పై చేపట్టాల్సిన చర్యలపై పోలీసు అధికారులు చర్చించారు. ప్రధానంగా అంతరాష్ట్ర, అంతర్ జిల్లా పోలీస్ ప్రవేశ, నిష్క్రమణ మార్గాలలో 24/7 చెక్ పోస్టులను ఏర్పాటు చేసి పకడ్బందీగా తనిఖీలు చేపట్టేలా అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్లాలని సూచించారు. సరిహద్దులో పటిష్ట నిఘా పెట్టడంతో పాటు మద్యం, నగదు సరఫరాపై నియంత్రణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను నియంత్రణకు ఇరు రాష్ట్రల పోలీసులు పరస్పరం సమాచార మార్పిడితో కట్టడి చేయాలని అధికారులు నిర్ణయించారు. ఎన్నికల నియమావళి పరిరక్షణే ధ్యేయంగా సరిహద్దు పోలీస్ అధికారులు సమన్వయంతో పనిచేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. పాత దొంగలు, నేరస్తుల సంచారం కట్టడి, ఇంటలిజెన్స్ సమాచారం పంచుకోవడం తదితర అంశాలపై చర్చించినట్లు తెలిపారు. గతంలో అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన వారిపై ప్రత్యేక నిఘా పెట్టాలని తెలిపారు. వారిని నియంత్రించడానికి ప్రణాళిక రూపొందించాలన్నారు. సరిహద్దులో హైవే పెట్రోలింగ్, మొబైల్ పెట్రోలింగ్ పెంచాలని, పోలీస్ అధికారులు వాట్సప్ గ్రూప్‌లను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందించాలన్నారు. ఇరు రాష్ట్రాల పోలీసులు పరస్పర సహాయ సహకారాలు అందించుకుంటూ ఎన్నికలు సజావుగా సాగేలా చర్యలు చేపట్టాలని కోరారు. జిల్లా సరహద్దుల్లో ఉన్న సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు చేయాలన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా చెక్ పోస్టులను సంబంధిత అధికారులు ఏర్పాటు చేసుకొని నిరంతరాయంగా తనిఖీలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ హర్షవర్ధన్, గద్వాల జిల్లా ఎస్పీ శ రితి రాజ్, నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతం, రాయచూరు ఎస్పీ నిఖిల్, ఐపీఎస్ పాల్గొన్నారు.



దళారులను ఆశ్రయించి రైతులు మోసపోవద్దు

- ఏపీఎం రాందాస్ నాయక్



నవ తెలంగాణ- మిడ్జిల్

వరి పంట ప్రతి గింజను ప్రభుత్వమే మహిళా సంఘాల ద్వారా కొనుగోలు చేస్తుందని రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని ఏపీఎం రాందాస్‌నాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని కంచనపల్లి గ్రామంలో మహిళా సంఘం ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని స్థానిక మహిళా సంఘాలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,వడ్లు పండించిన రైతులందరూ బ్యాంకు బుక్ జిరాక్స్, రైతు పాస్ బుక్, ఏఈఓ తో పంట సర్టిఫికెట్ రైతులు తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వం మద్దతు ధరతో రైతుల పంటను కొనుగోలు చేస్తుందని గ్రామా లలోని కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. గ్రామాలలో రైతులందరూ కూడా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీసీ ప్రకాష్, వీవోఏ జంగయ్య, మహిళా సంఘం అధ్యక్షురాలు సత్యమ్మ,మహిళా సంఘ సభ్యులు నర్సమ్మ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ లక్ష్యం

- మాజీ సర్పంచ్ జంగయ్య

నవ తెలంగాణ- మిడ్జిల్

గ్రామాలు అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, అన్ని గ్రామాల అభివృద్ధి కోసం జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని మాజీ సర్పంచ్ జంగయ్య అన్నారు. మంగళవారం మండలంలోని వేముల గ్రామంలో స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. రాజకీయాలకతీతంగా గ్రామ అభివృద్ధి కోసం ఎంతో పని చేస్తున్నామని తెలిపారు. గ్రామంలోని అన్ని కాలనీలో సీసీ రోడ్లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రజలందరూ సహకారంతో గ్రామ అభివృద్ధి చేస్తామని తెలిపారు. అభివృద్ధి చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు కూడా అండగా నిలవాలని ఆయన కోరారు. గ్రామంలో ఏ సమస్య ఉన్న ఎమ్మెల్యే అనుడు ష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మమతా జగదీశ్వర్ రెడ్డి, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు బండారి కృష్ణ గౌడ్ ,సీనియర్ నాయకులు ఎండి పాషా, ఆకుల శ్రీనివాసులు, బండారి జంగయ్య గౌడ్, కుమ్మరి శివలింగం, కక్కునూరి కృష్ణారెడ్డి ,కుమ్మరి నరసింహ ,సాకలి రాములు, దదనపల్లి శ్రీకాంత్ యూత్, కాంగ్రెస్ జడ్చర్ల అసెంబ్లీ సెక్రెటరీ ప్రేమ్ రాజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ట్యాంకర్‌తో నీటి సరఫరా

నవతెలంగాణ- ఆత్మకూరు



ఆత్మకూరు మండల పరిధిలోని తోంపల్లి వీరరాఘపురం గ్రామంలో మంగళవారం ఉదయం ట్యాంకర్లతో ప్రజలకు నీటి సరఫరా చేశారు. గ్రామానికి వచ్చే రామనుపాడు నుంచి భగీరథ నీళ్ల సక్రమంగా చేరక పోవడంతో ప్రజలకు ఇబ్బంది కలగ కుండా నీటి సరఫరా చేస్తున్నట్లు గ్రామ పంచాయతీ కార్యదర్శి విష్ణు ,గ్రామ మాజీ సర్పంచ్ లక్ష్మి కాంత్ రెడ్డి ,మాజీ ఉపసర్పంచ్ వీర రాఘవపురం నరేష్ పేర్కొన్నారు..

ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడిగా కె రాఘవ

నవతెలంగాణ- ఆత్మకూరు



వనపర్తి జిల్లా కేంద్రంలో మంగళవారం జిల్లా కన్వెన్షన్ లో జరిగిన సమావేశంలో వనపర్తి జిల్లా ఎస్ఎఫ్ఐ అధ్యక్షుడిగా కే రాఘవులు ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శిగా ఉన్న రాఘవ అధ్యక్షుడిగా ఎన్నుకోవడంతో మరింత బాధ్యత పెరిగినట్లు ఆయన పేర్కొన్నారు. ఆత్మకూరు,అమరచింత మండల కేంద్రాలలో విద్యారంగ సమస్యలపై అనేక పోరాటాలు చేస్తూ జిల్లాలో అతి చిన్న వయసులో జిల్లా ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తు న్నట్లు ఆత్మకూరు మండల నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు భాను ,ప్రణయ్, అమర చింత నాయకులు రాఘవేంద్ర,గణేష్ ,రాకేష్, తదితరులు రాఘవేంద్రకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈవీఎంల నిర్వహణపై అవగాహన పెంచుకోవాలి

- ఎన్నికల సిబ్బందికి శిక్షణలో కలెక్టర్ సూచన



వనపర్తి :ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది ఈవీఎంల విని యోగం, వీవీ ప్యాట్లు సహా ప్రతి అంశంపై అవగాహన పెంచుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సూచించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల, ప్రభుత్వ బాలికల పాఠశాలలో ఎన్నికల సిబ్బందికి ఏర్పాటు చేసిన శిక్షణా తరగతులను కలెక్టర్ సందర్శించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు ఎన్నికల రోజున విధులను నిర్వర్తించడంపై ఆయన పలు సూచనలు చేశారు. పోలింగ్ సిబ్బంది శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకుని ఎన్నికల విధులపై అవగాహన పెంచుకోవాలని చెప్పారు. ఎన్నికల విధులకు సంబంధించి ఏవైనా అనుమానాలు ఉంటే మాస్టర్ ట్రైనర్లను అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఏవైనా సమస్యలుంటే సెక్టోరియల్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలన్నారు. ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు పోస్టల్ బ్యాలెట్ ఓటు వినియోగం కోసం ఫామ్-12ను తప్పనిసరిగా నింపి సమర్పించాలని సూచించారు. సిబ్బంది ఈవీఎంల నిర్వహణపై చక్కటి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కలెక్టర్ వెంట ఎన్నికల అధికారులు ఉన్నారు.

పాత బస్టాండ్ పున ప్రారంభం త్వరలో ప్రారంభం చేయాలి : అఖిలపక్ష ఐక్యవేదిక



వనపర్తి : పాత బస్టాండ్ ప్రాంతాన్ని కొంత కాలంగా ఆక్రమించి వ్యాపారాన్ని కొనసాగిస్తున్న చైనా బజారు వ్యాపార సామాగ్రిని తీసివేయాలని అధికారులు ఉత్తర్వులు జారీ చేయడం ఖాశించదగ్గ విషయమన్నారు. పాత బస్టాండ్ పునరుద్ధరణకు కష్టపడ్డ ప్రతి ఒక్కరికి అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు మంగళవారం ఒక ప్రకటనలో ధన్యవాదాలు తెలిపారు.రాజారామేశ్వరరావు ప్రజల సౌకర్యార్థం బస్టాండ్ కోసం ఇచ్చిన స్థలాన్ని కొందరు ఆక్రమించగా, దానిపై గత మూడు సంవత్సరాలుగా పోరాటం చేసి అఖిలపక్ష ఐక్యవేదిక విజయం సాధించిందన్నారు. గత ప్రభుత్వంలో మాజీ మంత్రి దిగి వచ్చి ప్రారంభం చేస్తానని చెప్పడంతో ఒక కొలిక్కి వచ్చిందన్నారు. తరువాత ఎలక్షన్లు వచ్చాయని, ఇప్పుడున్న ప్రభుత్వం దాన్ని ముందుకు తీసుకువచ్చి ప్రజలకు మేలు చేస్తున్నందున దీనిపై శ్రమించిన ప్రతి ఒక్కరికి ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజులలో వనపర్తికి పాత బస్టాండు ఒక మైలు రాయి అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు సతీష్ యాదవ్ తో పాటు ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ సభ్యులు గంధం నాగరాజు, గోపాల్ ,వైశాలి హెూటల్ ప్రభాకర్ రెడ్డి, రాములు, పాష, శివకుమార్,గంధం శ్రీను, గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పెట్రోల్ పంప్ డీలర్ల కమిషన్ పెంపు కోసం కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన



వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు మంగళవారం పెట్రోల్ పంపు డీలర్లు కమిషన్లు పెంచాలని నిరసన చేపట్టారు. అనంతరం కలెక్టరుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సి చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి, సురేష్ మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాలుగా కమిషన్ పెంచకపవడం వల్ల డీలర్లు ఆర్థికంగా నష్టపోతున్నారని దీనికి తోడు విద్యుత్ చాలు పెరిగాయని పంపులో పనిచేసే వారి జీతాలు పెరిగిపోతున్నాయన్నారు.కానీ కమిషన్లు మాత్రం పెరగడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వాలు పెట్రోల్ రేటు తగ్గించడం వల్ల 30 వేల నుంచి 1,2 లక్షల వరకు నష్టపోతున్నారని ఓఎంసీ ను పాటించాలన్నారు.ఇప్పుడున్న వ్యాల్యూ ప్రకారం 10 శాతం పెంచా లన్నారు.దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించి చర్య తీసుకోవాలన్నారు. లేనిచో పెట్రోల్ బంకులు మూసి వేయడం జరుగుతుందని వారు తెలిపారు. కార్యక్రమంలో గౌరవ సదాదారులు కల్వరాజు గౌరవాధ్యక్షులు బుచ్చయ్య ,ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్, కార్యదర్శులు జగదీష్ కోశాధికారి రమణ, సభ్యులు జమ్మిల్ మధుసూదన్ రెడ్డి, సతీష్, రంజిత్ రామకృష్ణ, కృష్ణారెడ్డి ,తదితరులు కలెక్టరుకు వినతిపత్రం అందించారు

ప్రాణాలను కాపాడడంలో ముందుండాలి

పెద్దమందడి : వనపర్తి జిల్లా కేంద్రంలోని జనరల్ హాస్పిటల్ ఆవరణలో మంగళవారం ఘనంగా 108 ఈఎంటి(ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్) దినోత్సవం వనపర్తి జిల్లా కోఆర్డినేటర్ ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ సందర్భంగా కేక్ ను కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా 108 కోఆర్డినేటర్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ ప్రాణాపాయ స్థితిలో క్షతగాత్రులను కాపాడడానికి ఈఎంటి లు ముందు వరసలో ఉంటారని వారన్నారు. అత్యవసర ప్రాణపాయ స్థితిలో ఉన్నప్పుడు 108 సేవలు ఉపయోగించుకోవాలని వారు సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో మెడికల్ ఎమర్జెన్సీ ఉన్నప్పుడు వారిని వెంటనే హాస్పిటల్ కు తరలించి ప్రాణాలు కాపాడుటలో ఈఎంటి ల పాత్ర కీలకమని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఈఎంటిలు బుద్వేష్, శేఖర్, శశి కుమార్, ప్రభాకర్, నరేందర్, విష్ణు, విజయ్, శ్రీధర్, రిజ్వాన్, భీమేష్, యశోద, పైలట్ లు సయ్యద్ మైనుద్దీన్, లోకేష్, మహేష్, యోగేష్, కమల్,యాదగిరి, నాగరాజు, రాఘవేంద్ర, ఉస్మాన్, రాములు, వాసు తదితరులు పాల్గొన్నారు.



గోదాముల అగ్నిప్రమాదంపై సమగ్ర దర్యాప్తు చేపడతాం

- అగ్ని ప్రమాదం దురదృష్టకరం
- రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

పెబ్బేరు : పెబ్బేరు వ్యవసాయం మార్కెట్ గోదాముల అగ్ని ప్రమాదం నిర్లక్ష్యం కారణంగానే జరిగిందని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మంగళవారం రాత్రి వనపర్తి ఎమ్మెల్యే తుడి మెగారెడ్డి రాష్ట్ర నాయకులు శివసేనారెడ్డి తో కలిసి అగ్ని ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సుమారు రూ.10 కోట్ల విలువైన గన్ని బ్యాగులు కాలిపోయాయని, వీటితోపాటు ప్రైవేటు వ్యక్తుల వరి ధాన్యం కూడా కొంత నష్టం వాటిలిందని, గోదాములు పూర్తిగా దెబ్బ తిన్నాయని మంత్రి అన్నారు. కోట్లాది రూపాయల విలువైన సామాగ్రి ఉన్నప్పుడు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయక పోవడం, ఫైర్ సేఫ్టీ లేకపోవడం పర్యవేక్షణ లేకపోవడం వంటివి వచ్చినట్లు కనిపించిందన్నారు. ప్రమాదం జరగడం చాలా దురదృష్ట కరమని రాష్ట్రవ్యాప్తంగా గోదాముల దగ్గర పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. ప్రమాదంపై పోలీసులు సివిల్ సప్లై ఇతర దర్యాప్తు సంస్థల ద్వారా విచారణ చేపడతామని బాధ్యులపై కఠినంగా శిక్షిస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అక్కి శ్రీనివాస్‌గౌడ్,వెంకట సాగర్, సురేందర్ గౌడ్, రంజిత్‌కుమార్, దయాకర్ రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, సత్యం నాయుడు తదితరులు పాల్గొన్నారు.


అగ్నిప్రమాద ప్రదేశాన్ని పరిశీలించిన మంత్రి జూపల్లి



అర్ధరాత్రి పెబ్బేర్ మార్కెట్ యార్డులో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి చిన్నారెడ్డి



పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ గోదాంలో అన్ని ప్రమాదం జరిగిన విషయాన్ని తెలుసుకుని అర్ధరాత్రి ప్రమాద స్థలాన్ని విషయం రాష్ట్ర ప్రణా ళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి పరిశీ లించారు. హైదరాబాదు నుంచి పెబ్బేరు కు బయలుదేరి అగ్ని మాపక సిబ్బందితో సమ న్వయం చేసుకుంటూ వాటర్ ఇబ్బందులు ఉన్నా యని చెప్పడంతో రంగాపురం వద్ద ఉన్న లిక్కర్ కంపెనీ యజమాన్యంతో మాట్లాడి వాటర్ ట్యాంకర్లు తీసుకొని వచ్చి మంటలను అదుపులోకి తీసుకు రావాలని ఆదేశించారు. చిన్నారెడ్డి వెంట కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద కారకులపై చర్యలు తీసుకోండి

-జెసీకి ప్రజాసంఘాల నాయకుల వినతి



వనపర్తి : జిల్లా అధికారుల నిర్లక్ష్యం మూలంగా పెబ్బేర్ మార్కెట్ యార్డు గోదాముల్లో మంటలు రేగి కోట్లాది రూపాయల ప్రజాధనం నష్టం వాటిల్లిందన్నారు. ఈ ఘటనకు కారకులైన జిల్లా మార్కెట్ యార్డు అధకారులపై చర్యలు తీసుకోవాలని రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జిల్లా ఆదనపు కలెక్టర్ నాగేష్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. అగ్ని ప్రమాదానికి గురైన పెబ్బేరు మండల వ్యవసాయ మార్కెట్ యార్డు ను తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వరాచారి, తెలంగాణ వ్యవ సాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం ఆంజనేయులు, ఆవాజ్ జిల్లా కార్యదర్శి ఎండి పెద్ద కాజా, మాజీ ఎంపీటీసీ పెబ్బేర్ జి బాలయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఆర్ దేవన్న, ఊషన్న ట్రాన్స్పోర్ట్ రంగం జిల్లా నాయకులు, వివిధ గ్రామాల రైతులు మంగళవారం వ్యవసాయ మార్కెటును సందర్శించారు. అనంతరం వనపర్తి జిల్లా జాయింట్ కలెక్టర్ నగేష్ కు తెలంగాణ వ్యవసాయ మార్కెట్ జాయింట్ డైరెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు.

అగ్ని ప్రమాదం దురదృష్టకరం : ఎమ్మెల్యే



పెబ్బేరు : పెబ్బేర్ వ్యవసాయ మార్కెట్ గోదాంలో సోమవారం జరిగిన అగ్ని ప్రమాదం పై వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి తీవ్ర స్థాయిలో స్పందించారు.ప్రమాదం జరిగిందని విషయం తెలిసిన వెంటనే జిల్లా కలెక్టర్ తో సహా సంబంధిత అధికారులు అందరినీ అప్రమత్తం చేశారు. మంగళ వారం ఉదయం ఆయన మార్కెట్ యార్డును సందర్శించి పరిశీలించారు.మార్కెట్ యార్డులో దగ్ధమైన గన్ని బ్యాగులను. వరి ధాన్యం బస్తాలను ఆయన పరి శీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ప్రమాదానికి గల కారణాలను తెలుసుకొని తగు చర్యలు తీసుకుంటామన్నారు.ప్రమాదం ఆకస్మికంగా సంభవించిందా ఎవరైనా కావాలని చేశారా.. అనే దానిపై పూర్తి కోణంలో విచారణ చేస్తున్నామని విచారణలో కారణాలు వెల్లడైన తర్వాత కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు అక్కమ్మఅశ్విని సత్యనారాయణ, భాను ప్రకాష్ రెడ్డి, కోటేశ్వర్ రెడ్డి, సురేందర్ గౌడ్, వెంకటేష్ సాగర్, గంధం రాజశేఖర్ నాయకులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపించాలి: సీపీఐ(ఎం)



వ్యవసాయ మార్కెట్ యార్డులో జరిగిన అగ్ని ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపించి బాధితులపై చర్య తీసుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ ప్రభుత్వాన్ని కోరారు. ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపి బాదులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎండి జబ్బార్ డిమాండ్ చేశారు.

అధికారుల నిర్లక్ష్యంగానే ప్రభుత్వ ధ్వసం బుగ్గిపాలు: ప్రజాసంఘాలు

జిల్లా మార్కెట్ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ప్రభుత్వ ధనం అగ్నికి ఆహుతి అయిందని ప్రజాసంఘాల నాయకులు ఆరోపించారు. అగ్ని ప్రమాదం జరిగిన వ్యవసాయ మార్కెట్ యార్డ్ ను మంగళవారం ప్రజాసంఘాల బృందం పరిశీలించి అధికారులకు వినతి పత్రం అందించారు.ప్రజా సంఘాల బృందంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వర చారి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి. ఎం ఆంజనేయులు, సీపీఐ(ఎం) మండల పెద్ద కాజ, బాలయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఆర్‌దేవన్న ఉన్నారు.

రెండో రోజు కొనసాగుతున్న సహాయక చర్యలు

పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ యార్డులో సోమవారం జరిగిన అగ్నిప్రమాదంలో భారీగా నష్టం సంపాదించింది. ప్రమాదంలో 10 కోట్ల విలువైన గన్నిబ్యాగులతో పాటు, రైస్ మిల్లర్ల వరి ధాన్యం బస్తాలు కాలి పోయాయి. గోదాములు పూర్తిగా దెబ్బతిని భారీగా నష్టం సంభవించింది. ప్రమాదం జరిగిన రెండో రోజు కూడా మంటలు పూర్తిగా అదుపులోకి రాలేదు. ఫైర్ ఇంజన్ అధికారులతో పాటు పోలీసులు వివిధ శాఖల అధికారులు మంగళ వారం కూడా సహాయక చర్యలు కొనసాగించారు. క్లూస్ టీం అధికారులు తని ఖీలు చేసి ఫింగర్ ప్రింట్ సేకరించారు. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియక పోయినప్పటికీ ప్రమాదంపై దర్యాప్తును కొనసాగిస్తున్నారు.

గోదాముల భద్రతపై ప్రభుత్వం సమీక్ష చేయాలి: నిరంజన్ రెడ్డి

నవతెలంగాణ-పెబ్బేరు



గోదాముల భద్రతపై ప్రభు త్వం సమీక్ష చేయాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ అన్నారు. పేబ్బేర్ వ్యవ సాయ మార్కెట్ యార్డ్ లో సోమవారం జరిగిన అగ్నిప్రమాదం లో గన్ని బ్యాగులతో పాటు వరిధాన్యం, గోదాములు కాలి పోవడం జరిగిందన్నారు. మంగళవారం స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాము అగ్నికి ఆహుతి అవ్వడం దురదృష్టకరం అని అన్నారు. రైతుల ప్రయోజనాల కోసం కోట్ల రూపాయల వెచ్చించి గత కేసీఆర్ ప్రభుత్వం గోదాములు నిర్మించిందన్నారు. గోదాముల భద్రతపై ప్రభుత్వం సమీక్ష జరిపి భద్రత కోసం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిరంజన్ రెడ్డి వెంట గట్టు యాదవ్,ఛైర్మెన్,వైస్ ఛైర్మన్ ఎద్దుల కరుణశ్రీ, కర్రేస్వామీ, విండో అధ్యక్షులు గౌని కోదండ రామిరెడ్డి, వనం.రాములు, దిలీప్‌కుమార్‌రెడ్డి, పి.రమేష్ గౌడ్,కురుమూర్తియాదవ్, నందిమల్ల.అశోక్ ఉన్నారు.

ఎండల తీవ్రతకు అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్



వనపర్తి : జిల్లాలో ఎండల తీవ్రత రోజు రోజుకు పెరుగుతున్న నేపథ్యంలో అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సూచించారు. ఉష్ణోగ్రతలు పెరిగి, వడగాలులు వీస్తున్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎండల తీవ్రత మరియు వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సన్నద్ధతపై సంబంధిత శాఖల అధికారులతో మంగళవారం వెబెక్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ జిల్లాలో ఎండల తీవ్రత నానాటికీ పెరుగు తోందని ప్రజలు అప్రమత్తమై తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తీవ్రమైన ఎండల కారణంగా వడదెబ్బ, గుండెపోటుకు గురయ్యే అవ కాశం ఉంటుంది కాబట్టి జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. అత్యవసర సమయాల్లో బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగులు, చేతి రుమాలు, టవల్ వినియో గించాలని, బయటి పదార్థాలు తినకూడదని, ఎక్కువగా నీళ్లను తాగాలని, పళ్ల రసాలు, కొబ్బరి నీళ్లు, మజ్జిగ లాంటి ద్రవ పదార్థాలను తీసుకోవాలన్నారు. ఎవరైనా వడదెబ్బకు గురైతే వెంటనే దగ్గరలోని ప్రభు త్వాసుపత్రికి తీసుకెళ్లి సకాలంలో చికిత్స పొందాలని సూచించారు. ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు ఎండలో బయట తిరగొద్దని, వడదెబ్బ తగిలే అవకాశం ఉందన్నారు. ప్రజలు వీలైనంత వరకు పగటి పూట ఇంటి వద్దనే గడపాలని, అత్యవసర పనులకు మాత్రమే బయ టకు రావాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఎండల తీవ్రతకు ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా ఎంపీడీవోలు, ఎంపీవోలు, తహసీల్దార్లు సహా ఆయా శాఖల అధికారులు ఎప్పటికప్పుడు తగిన సూచనలు చేస్తూ ప్రజలను చైతన్యవంతులను చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు సహా, అధిక జన సంచారం ఉండే ప్రాం తాల్లో నాణ్యమైన నీటితో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని, సరిపడా ఓఆర్ఎస్ ప్యాకెట్లను అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, అంగన్ వాడీ కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. పాఠశాలలు, వసతి గ్రుహాల్లో కూడా ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఏర్పాటు చేయాలని, అత్యవసరమైతే వైద్యాధికారుల వద్దకు తీసుకువెళ్లాలని సూచించారు. ఉపాధి హామీ పని ప్రాంతాల్లో కూలీలకు తాగునీరు సహా, నీడ కోసం చలువ పందిళ్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పశువులు, ఇతర మూగ జీవాల దాహార్తి తీర్చేలా తగు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. హరితహారంలో నాటిన మొక్కల సంరక్షణకు క్రమం తప్పకుండా నీరు పోయాలన్నారు వెబెక్స్ సమావేశంలో డీఎంహెచ్వో జయ చంద్ర మోహన్, డీపీవో రమణ మూర్తి, డిప్యూటీ సీఈవో రామ మహేశ్వర్, డీడబ్ల్యూవో లక్ష్మీబాయి, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, మిషన్ భగీరథ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



నవతెలంగాణ- వనపర్తి / వనపర్తి రూరల్

మొగల్ పాలకుల పెత్తనానికి, పాలనకు వ్యతిరేకంగా దళిత బహుజనులను తమ నాయకత్వంలో ఏకం చేసి రాజ్యాధికార పోరాటాన్ని కొనసాగించిన దళిత బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని వనపర్తి ఎమ్మెల్యే గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి గారు పేర్కొన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న 315 వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దొరలు, భూస్వాముల ను ఎదు ర్కోవడానికి మొదటగా తన సొంత ధనాన్ని ఖర్చు పెట్టి ఆయుధాల్ని సమకూర్చడానికి అనగారిన కులాలను ఐక్యం చేసి సైనికులుగా మలుచుకున్నాడన్నారు. కార్యక్రమంలో జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చీర్ల చందర్ , కౌన్సిలర్లు జయసుధ మధు గౌడ్, లక్ష్మీ రవి యాదవ్, చీర్ల సత్యం సాగర్, విభూది నారాయణ, వెంకటేష్, పుట్టపాకల మహేష్, కాంగ్రెస్ నాయకులు లక్కాకుల సతీష్, సత్య శీలా రెడ్డి, పాల్గొన్నారు.

పెబ్బేరు:సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వ వర్ధంతి సందర్భంగా పెబ్బేరు మండల కేంద్రంలో మండల గౌడ సంఘం అధ్యక్షులు కటమోని రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం పెబ్బేరులోని సుభాష్ చౌరస్తా నంద పాపన్న గౌడ్ చిత్రపటానికి పూల మాలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా గౌడ సంఘాల జేఏసీ చైర్మన్ ఎస్.రామన్ గౌడ్, నాయకులు వెంకటేశ్వం గౌడ్, అక్కి శ్రీనివాసగౌడ్ బిచుపల్లి గౌడ్, రాము గౌడ్,





సురేందర్ గౌడ్ ,సర్వయా గౌడ్ మోహన్ గౌడ్ నర్సింహాగౌడ్, రంగస్వామి గౌడ్, శ్రీనివాస్ గౌడ్ బస్వరాజు గౌడ్ వెంకటయ్య గౌడ్ శ్యాం గౌడ్ జనార్దన్ గౌడ్ ప్రవీణ్ గౌడ్ విజయవర్ధన్ గౌడ్ మహేందర్ గౌడ్ సాయి గౌడ్ రాకేషగౌడ్ శ్రీధర్ గౌడ్ గోవర్ధన్ గౌడ్ రమేషగౌడ్ వెంకటేషగౌడ్ నిరంజన్ గౌడ్ కిట్టు గౌడ్ మోహన్ గౌడ్ కృష్ణయ్య గౌడ్ నర్సన్ గౌడ్ పాల్గొన్నారు.

ఆత్మకూరు : మండల కేంద్రంలో ఆత్మకూరు అమరచింత ఉమ్మడి మండలాల గౌడ సంఘ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ చౌక్ లో శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గౌడ సంఘ అధ్యక్షులు ఎం తిరుపతయ్య గౌడ్, వైస్ ప్రెసిడెంట్ ఆనంద్ గౌడ్,సెక్రటరీ వెంకటేశ్వర్ గౌడ్,కోశాధికారి నర్సింహులు గౌడ్, గౌడ సంఘ నాయకులు లచ్చ గౌడ్ ,శ్రీనివాసులు గౌడ్ ,లక్ష్మణ్ గౌడ్, నరేందర్ మల్లేష్ గౌడ్, నరసింహులు గౌడ్, తిరుపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఏకరూప దుస్తులు కుట్టించాలి

వనపర్తి : ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అవసరమైన ఏకరూప దుస్తులను స్వయం సహాయక సంఘాల ద్వారా కుట్టించేందుకు ఏర్పాట్లు పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం అదనపు కలెక్టర్ తన ఛాంబర్ లో స్వయం సహాయక సంఘాల ద్వారా విద్యార్థులకు ఏకరూప దుస్తులు కుట్టించే అంశంపై అన్ని మండలాల ఏపీఎంలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు ఏకరూప దుస్తులు కుట్టించేందుకు స్వయం సహాయక సంఘాలను గుర్తించాలని సూచించారు. ఇప్పటివరకు 228 మంది (ఎస్ హెచ్ జీ సభ్యులని) ని గుర్తించామని అధికారులు చెప్పగా.. మొత్తం 1.32 లక్షల జతలు కుట్టాలి కాబట్టి వేగంగా పని పూర్తి చేయడానికి 500 మందిని గుర్తించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఇంచార్జి డీఆర్డీవో నాగేంద్ర, అదనపు డీఆర్డీవో భీమయ్య డీపీఎం అరుణ, మండలాల ఏపీఎం లు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

వనపర్తి రూరల్ :వనపర్తి పట్టణానికి చెందిన ఐదవ వార్డు చెందిన పూలీల నాయక్. 21 వార్డుకు చెందిన జనంపల్లి సుశీలమ్మ మరణించిన వార్త ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డికి సమాచారం ఇచ్చారు. ఆయన స్పందించి వనపర్తి పట్టణ అధ్యక్షులు చీరల చందర్ లక్కాకుల సతీష్ తో రూ.ఐదువేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ వెంకటేశ్వర్లు లక్ష్మీ రవి యాదవ్ డి వెంకటేష్ గోవింద నాయక్ ,శ్రీను నాయక్ ,ఇంద్ర నాగన్న, సురేష్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

బాలింతలకు, పౌష్టికాహారం అందజేత

ఆత్మకూరు :ఆత్మకూరు మండల పరిధిలోని ఆరేపల్లి గ్రామంలో మంగళవారం అంగన్వాడీ కేంద్రం నందు బాలింతలకు, గర్భిణీలకు, కిషోర బాలికలకు పౌష్టికాహారం పంపిణీ చేశారు.కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి నర్సింగరావు ,పంచాయతీ కార్యదర్శి మనోహర్ గౌడ్,అంగన్వాడీ టీచర్లు ఆశమ్మ, లబ్ధిదారులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి ఒత్తిడి వల్లే మెఘా రెడ్డి పై కేసు పెట్టాను

వనపర్తి రూరల్ : మెగా రెడ్డి తో కాంట్రాక్టు పనులు చేస్తున్న ఒగ్గు పర్వతాలు అను నేను గతంలో మెగా రెడ్డి నాకు డబ్బులు ఇవ్వాలని కేసు పెట్టడం జరిగిందని ఒగ్గు పర్వతాలు అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎంవైఎస్ బంకట్ హాల్లో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఒగ్గు పర్వతాలు మాట్లాడుతూ మెగా రెడ్డి తో కాంట్రాక్టు పనులు చేస్తున్న ఒగ్గు పర్వతాలు అను నేను గతంలో మెగా రెడ్డి నాకు డబ్బులు ఇవ్వాలని కేసు పెట్టడం జరిగిందన్నారు. ఇది కేవలం గత మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఒత్తిడితోనే కేసు పెట్టడం జరిగిందని ఆయన అన్నారు. ఇప్పుడు ఆ కేసు విత్ డ్రా చేసుకోవడం జరిగిందన్నారు. ఈ కేసు కోర్టు కొట్టి వేశారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీ రాజేందర్, బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు జి అనంతయ్య పాల్గొన్నారు

సిబ్బందికి ఫోన్లు సిమ్ కార్డులందజేత

వనపర్తి రూరల్ : జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి సైబర్ నేరాల కట్టడికి జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లలో సైబర్ నేరాల పట్ల ప్రత్యేక శిక్షణను పొంది సైబర్ వారియర్స్ గా నియమింపబడిన సిబ్బందికి ఫోన్లు సిమ్ కార్డులను అందజేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాల్లో ప్రతి పోలీస్ స్టేషన్ కు ఒక్కో సైబర్ వారియర్ చొప్పున 16 మందిని నియమించడం జరిగిందని సైబర్ వారియర్స్ గా శిక్షణ పొంది పోలీస్ స్టేషన్లలో పనిచేసే సిబ్బందికి ప్రత్యేకంగా ఒక ఫోన్ నెంబర్ ఉంటుందని ఆమె తెలిపారు.సైబర్ నేరాల బారిన పడిన ప్రజలు వెంటనే 1930 కు కాల్ చేయాడం కానీ ఎన్సీఆర్పీ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయాలని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా సైబర్ క్రైమ్స్ ఇన్చార్జ్ డీఎస్పీ. రత్నం సైబర్ సెల్ ఇన్స్పెక్టర్ శ్రీను సైబర్ వారియర్స్ పాల్గొన్నారు.

ఇతర రాష్ట్రాల మద్యం రాకుండా కట్టడి

- పాత నేరస్తులు పట్టుపడితే పెనాల్టీలు వేసి జైలుకు పంపిస్తాం
- ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి

తిమ్మాజిపేట : రాబోయే ఎలక్షన్ దృష్టిలో ఉంచుకొని ఇతర రాష్ట్రాల నుండి మద్యం రాకుండా కట్టడి చేస్తున్నట్లు ఉమ్మడి జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఉన్న మద్యం గోదాన్ని జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా మద్యం గోదాంలోని నిల్వలను, రికార్డులను పరిశీలించి బ్రేకేజ్ అయిన బాటిల్ల మూతలను ఆయన ఆధ్వర్యంలో దగ్ధం చేయించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఎవరైనా సారాయి అమ్మితే కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. రాబోయే ఎలక్షన్ దృష్టిలో ఉంచుకొని పై అధికారుల సూచనల మేరకు గత నెల 29 నుండి 2 వరకు సారాయి కోసం స్పెషల్ డ్రైవ్ చేశాం. అలాగే నేటి నుండి డ్రగ్స్ మీద స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. మళ్లీ పాత నేరస్థులు ఎవరైనా పట్టుబడితే కేసులు పెట్టి రెండు లక్షల వరకు పెనాల్టీ వేసి జైలుకు పంపిస్తామన్నారు. ఈనెల 3 నుంచి 8తేదీ వరకు డ్రగ్స్‌పై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని 9 నుండి 13 వరకు కర్నాటక నుండి గాని, గోవా నుండి గాని వచ్చే లిక్కర్‌పై ఫోకస్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సీజన్లో కింగ్ ఫిషర్ లైట్ బీరు ఓసి లిక్కర్ షాటేజ్ ఉండడం వలన రేషన్ పద్ధతిలో వైన్ షాప్‌లకు సమానంగా అందివ్వడం జరుగుతుందని తెలిపారు. ఆయన వెంట డిపో ఇన్చార్జి మేనేజర్ అబ్దుల్ వాసే, స్టోర్ ఆఫీసర్లు లచ్చయ్య, శివ, మధు, విజయలక్ష్మి, ఎక్సైజ్ ఎస్ఐ బలిశ్వరి, ఎక్సైజ్ సిబ్బంది రమేష్, ఆశీర్వాదం, ప్రశాంతి ఉన్నారు.

'ఫేక్ కాల్స్ పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలి'

నాగర్‌కర్నూల్ రూరల్ : నాగర్‌కర్నూల్ పట్టణ ప్రజలు ఫేక్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ సురేష్ బాబు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ట్రేడ్ లైసెన్సులకు, ప్రాపర్టీ టాక్స్‌లకు సంబంధించి కొందరు అపరిచిత వ్యక్తులు వారి వ్యక్తిగత అకౌంట్లోకి ప్రజల నుంచి డబ్బులు కొట్టించుకున్నట్లు మా దృష్టికి వచ్చిందని, అలాంటి అపరిచిత వ్యక్తులు (సైబర్ నేరగాళ్లు)ఫోన్లు చేసి డబ్బులు అడిగితే పంప్వొద్దనీ, ప్రజలకు ఏమైనా సందేహాలు ఉంటే మున్సిపల్ కార్యాలయంలో సంబంధిత సెక్షన్ అధికారులను సంప్రదించాలని పేర్కొన్నారు. అపరిచిత వ్యక్తులకు ఎవరైనా డబ్బులు చెల్లించిన యెడల మున్సిపల్ కార్యాలయం ఎటువంటి బాధ్యత వహించదనీ, ప్రజలం దరూ దీన్ని గమనించి సైబర్ నేరగాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.

నేటి నుండి సదరం క్యాంపు

కందనూలు : జిల్లాలోని దివ్యాంగులు కొత్త, రెన్యూవల్ సదరం సర్టిఫికెట్లు పొందేందుకు బుధవారం ఉదయం 10.45గంటల నుంచి మీసేవలో స్లాట్ బుక్ చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సూచించారు. స్లాట్ బుక్ చేసుకునేందుకు మీ సేవలో రూ.35 చెల్లించాలన్నారు. స్లాట్ బుకింగ్ తేది ప్రకారం సదరం క్యాంపుకు హాజరు కావాలని కోరారు. 2024లో ఏప్రిల్‌లో నాగర్‌కర్నూల్ జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో నిర్వహించనున్న సదరం క్యాంపుల వివరాలు అధికారులు వెల్లడించారు. శారీరక వికలాంగులకు ఏప్రిల్ 4, 15, 22, 29, వినికిడి లోపం గల వారికి ఏప్రిల్ 19, 26 తేదీల్లో, కంటి చూపు లోపం గల వారికి ఏప్రిల్ 4, 22 తేదీల్లో సదరం క్యాంపు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. క్యాంపుకు వచ్చేటప్పుడు స్లాట్ బుక్ చేసుకున్న రసీదుతో పాటు మీ సేవాలో ఇచ్చిన పాస్‌పోర్టు సైజ్ ఫోటో, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ, ఇది వరకు ప్రభుత్వ ఆస్పత్రిలో చేయించుకున్న మెడికల్ రిపోర్టులు, ఎముకలకు సంబంధించిన దివ్యాంగులు ఎక్రే, స్కానింగ్ తీసుకురావాలన్నారు. కన్ను, చెవికి సంబంధించిన దివ్యాంగులు ప్రభుత్వ ఆస్పత్రిలో చూపించిన మెడికల్ రిపోర్టులు ఒరిజినల్, జిరాక్స్, పక్షవాతం గలవారు ఎంఆర్ఐ, సిటీ స్కాన్ రిపోర్టులు ఒరిజినల్ జిరాక్స్ కాపీలను కచ్చితంగా తీసుకువాలన్నారు. రిపోర్టులు లేనివారికి సదరం క్యాంపులో పరీక్షలు చేసేందుకు వీలుండదని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని మీసేవ కేంద్రాల నిర్వహకులు దివ్యాంగులకు స్పష్టంగా తెలపాలన్నారు. ఇది వరకు సదరం సర్టిఫికేట్ పొంది ఉంటె ఆట్టి సదరం సర్టిఫికేట్ జిరాక్స్ కాపీవంటి ఇతర పత్రాలు వెంట తీసుకురావాలన్నారు. సదరం క్యాంపుకు వచ్చే వికలాంగులు మాస్కులు తప్పకుండా ధరించి, కోవిడ్-19 నిబంధనలు తప్పక పాటించాలన్నారు.

చెక్‌పోస్ట్‌ల వద్ద అప్రమత్తంగా ఉండాలి : డీఎస్పీ

- వాహనాల తనిఖీ పకడ్బందీగా నిర్వహించాలి.

ఊరుకొండ : విధి నిర్వహణలో పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని పార్లమెంట్ ఎన్నికలు దృష్టిలో ఉంచుకొని చెక్ పోస్ట్‌ల వద్ద వాహనాల తనిఖీలు పకడ్బందీగా నిర్వహించాలని డి.ఎస్.పి వెంకటేశ్వర్లు సూచించారు. మంగళవారం మండల పరిధిలోని ఊరుకొండ-ముచ్చర్లపల్లి గ్రామాల మధ్య ఎస్సై వీరబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్‌ను డీఎస్పీ వెంకటేశ్వర్లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ వెంకోజీ, సిబ్బంది ఉన్నారు.

నూతన వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

పెంట్లవెల్లి : మండల కేంద్రంలో మంగళవారం గ్రామ మహిళ ఐక్య సంఘం ఆధ్వర్యంలో నూతన వరి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఏ -గ్రేడ్ వరి ధాన్యానికి క్వింటాలుకు 2203 మరియు సాధారణ రకానికి రూ.2,183గా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీ మమతమ్మ, భగవంతు, మురళి, సుధారాణి, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యకర్తలకు సుంకిరెడ్డి పరామర్శ



కల్వకుర్తి టౌన్ : మండలంలోని వివిధ గ్రామాలలో అనారోగ్యంతో బాధపడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులను కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మంగళవారం పరామర్శించారు. మండల పరిధిలోని పంజుగుల గ్రామానికి చెందిన రమేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ విషయం తెలుసుకున్నాయన గ్రామానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. అనంతరం గుండురు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గోరేటి వెంకటయ్య అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని గ్రామానికి వెళ్లి రాఘవేందర్ రెడ్డి పరామర్శించారు. మెరుగైన వైద్య సేవలు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట డీసీసీ ఉపాధ్యక్షులు వరప్రసాద్ రెడ్డి, నాయకులు గోవిందు, అనిల్ గౌడ్, మాజీ సర్పంచ్ శ్రీరాములు, నరేందర్ గౌడ్, బాలరాజు, దళపతి గౌడ్, మల్లేష్‌నాయక్, మల్లయ్య కసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, గణేష్ తదితరులున్నారు.

'బాల్యవివాహాలను నిర్మూలించాలి'

తెలకపల్లి : అందరం కలిసి కట్టుగా మూఢనమ్మకాలను, బాల్య వివాహాలను, బాల కార్మిక విధానాన్ని నిర్మూలిద్దామని నాగర్‌కర్నూల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చిన్న ముద్దునూరులో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కే.రామకృష్ణ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు గ్రామానికి చేరుకుని ఇంటింటికి తిరుగుతూ బాల్య వివాహాలను నిర్మూలించాలని, బాలలలు చదివించాలని ప్రజలను చైతన్యం చేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

నర్సరీ, ఉపాధి పనులను సందర్శన

ఉప్పునుంతల : మండలంలోని గట్టుకాడిపల్లి గ్రామంలోని ఉపాధి హామీ పనులు మంగళవారం జరుగుతున్న ప్రదేశానికి వెళ్లి వ్యవసాయ రైతు చేల్లా లక్ష్మికి చెందిన రైతు భూమిలో జరుగుతున్న పనులను పరిశీలించి ఉపాధి కూలీలతో మాట్లాడారు. కాంసానిపల్లి నర్సరీని సందర్శించిన ఎంపీడీవో లక్ష్మణ్ రావుతో టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నారు.

'గ్రామస్తులకు అన్యాయం చేయకండి'

నాగర్‌కర్నూల్ రూరల్ : జిల్లాలోని గుడిపల్లి డ్యాంలో చేపలు పట్టే విషయంలో నర్సాయిపల్లి గ్రామస్తులకు అన్యాయం జరిగిందని, డ్యామ్ నిర్మాణం సమయంలో గ్రామస్తుల భూములు కోల్పోయారని, భూమి కోల్పోయిన ఇంటికి ఒక ఉద్యోగం కల్పిస్తామని హామీలు ఇచ్చారు. కానీ ప్రజా ప్రతినిధులు ఇప్పటికి నెరవేర్చలేదు. డ్యామ్‌లో చేపలు పట్టే విషయంలో గుడిపల్లి, నర్సాయిపల్లి, గౌడిపల్లి గ్రామస్తులకు మధ్య వివాదం కొనసాగుతుంది. ఇప్పటికైనా అధికారులు ఎక్కువ భూములు కోల్పోయిన నరసయ్యపల్లి గ్రామస్తులకు చేపలు పట్టే అవకాశం కల్పించాలని గ్రామస్తులు కోరారు.

ముందస్తు చర్యలు తీసుకోవాలి : ఎంపీడీఓ

ఊరుకొండ : వేసవిని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు వడదెబ్బ తగలకుండా మండల అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవడంతోపాటు, ప్రతి విషయం పై ప్రజలకు అవగాహన కల్పించి వేసవిలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో విజయ్ కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సమీక్ష సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ ఉపాధి హామీ, లేబర్ రిపోర్టు, ఉపాధి పేరామీటర్లపై వ్యక్తిగత మరుగు దొడ్ల నిర్మాణం, ఐహెచ్‌హెచ్ఎల్ఎస్, తాగునీటి సమస్యపై ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి పనులు జరిగే ప్రాంతంలో తాగునీటి సదుపాయం పని చేసే దగ్గర షేడ్ నెట్ ఏర్పాటు చేసి ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. సమావేశంలో ఏపీవో నర్సిములు, టెక్నికల్ అసిస్టెంట్లు నాగేష్, రేణుక, రోజా, అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

అంగన్వాడీ ఉద్యోగులను విధులలోకి తీసుకోవాలి : సీఐటీయూ



నవతెలంగాణ -కల్వకుర్తి

కొల్లాపూర్ మండలంలోని చింతపల్లి గ్రామానికి చెందిన అంగన్వాడీ ఉద్యోగులను అకారణంగా విధుల నుంచి తొలగించారని, వారిని వెంటనే విధులలోకి తీసుకోవాలని కోరుతూ సీఐటీయూ, అంగన్వాడీ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఆర్డిఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు మాట్లాడుతూ అంగన్వాడి ఉద్యోగులు సుగుణ, భారతిలను స్థానిక అంగన్వాడీ ఉద్యోగులు అకారణంగా ఉద్యోగం నుంచి తొలగించాలన్నారు. ఏ కారణం లేకుండా ఉద్యోగం నుంచి తొలగించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సంబంధిత శాఖ అధికారులు రాజకీయ నాయకులు ఒత్తిడికి తలొగ్గి అంగన్వాడీ ఉద్యోగులపై చర్యలు తీసుకోవడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఆర్డిఓను కలిసిన వారిలో జయమ్మ, అలివేల, సుజాత, నిర్మల, సాయిలు పాల్గొన్నారు.

వరి ధాన్యం కొనుగోలుపై అవగాహన

- జిల్లాలో 200 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు
- జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్
- రైతులకు కనీస వసతులను కేంద్రాల వద్ద ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ- కందనూలు

నాగర్‌కర్నూల్ కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో మంగళవారం రబి సీజన్ 2023-24కు సంబంధించి వరి ధాన్యం కొనుగోలుపై పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ హాజరయ్యారు. జిల్లాలో 200 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు, రైతులకు కావలసిన కనీస వసతులను కేంద్రాల వద్ద ఏర్పాటు చేయాలనీ సూచించారు. డీఆర్‌డీఓ ఆధ్వర్యంలోని స్వయం సహాయక బృందాలు వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లా అధికారులు వరి ధాన్యం కొనుగోలు కార్యక్రమంలో చేయాల్సిన విధి విధానాలను ఆన్‌లైన్‌లో ఎంటర్ చేసే సమాచారం తదితర అంశాలను పవర్ పాయింట్ ప్రజెన్టేసన్ ద్వారా ఏపీఎం, డీపీఎం, ఐకేపీ, మెప్మా సభ్యులకు వివరించారు. వరి ధాన్యం గ్రేడ్-ఏ రకం ధర రూ.2,203గాను, సాధారణ రకం రూ.2,183గా ప్రభుత్వం నిర్ణయించిందని, ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే తక్కువ ధరకు రైతులు వరి ధాన్యాన్ని అమ్మ వద్దని సూచించారు. రైతులు తమ ధాన్యాన్ని తేమశాతం 17 కన్న తక్కువ లేకుండా, మట్టి పెడ్డలు, చెత్త, తాలు లాంటివి లేకుండా చూసుకొని వరి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, కేంద్రాల వద్ద అవగాహన కలిగించే విధంగా డిస్‌ప్లే బోర్డులను ఏర్పాటు చేయాలనీ సూచించారు. ఎవరైనా ఆ జాగ్రత్తగా తప్పుడు వివరాలను నమోదు చేసిన రైతులను మోసం చేసిన వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి, ఉద్యోగులపై చర్యలు తీసుకుంటామని అధికారులను హెచ్చరించారు. రైతులకు సకాలంలో డబ్బులు చెల్లించాలా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె.సీతారామారావు, డీఎస్ఓ స్వామి కుమార్, ఏపీడీ లక్ష్మీ నారాయణ, మార్కెటింగ్ మేనేజర్ బాలరాజు, డీఏఓ చంద్రశేఖర్, వివిధ మండలాల ఏపీఎంలు, డీపీఎంలు, మెప్మా అధికారులు, డీసీఓలు, పాల్గొన్నారు.



ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం మనదే : కలెక్టర్

- 'ఐ ఓట్ ఫర్ షుఉర్' నినాదంతో 5కె రన్



ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్యం మనదేనని, కుల, మత, లింగభేదం తేడా లేకుండా రాజ్యాంగం అందరికీ సమానంగా ఓటు హక్కును కల్పించిందని కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ అన్నారు. ఓటు అనే ఆయుధం ద్వారా మంచి నాయకున్ని ఎన్నుకుంటే భవిష్యత్తు బాగుంటుందన్నారు. పలాన వారికి వేయాలని ఎవరో చెప్తే మీరు ఓటు వేయొద్దని, మీ ఆత్మ సాక్షిగా నైతిక ఓటు వేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మంగళవారం ఉదయం ఓటరు అవగాహన కార్యక్రమంలో భాగంగా నాగర్‌కర్నూల్ పట్టణంలో నైతిక ఓటింగ్‌పై జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం నుంచి స్థానిక ట్యాంక్ బండ్ వరకు నిర్వహించిన 5 కే రన్‌ను జిల్లా ఎస్పీ వైభవ్ రఘునాథ్ గైక్వాడ్, అదనపు కలెక్టర్ కుమార్ దీపక్‌లతో కలిసి కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. 'ఐ ఓట్ ఫర్ షుఉర్' అనే నినాదంతో నిర్వహించిన 5కె రన్ ఉత్సాహంగా సాగింది. అంతకుముందు క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఈ ఎన్నికలలో 85 ఏండ్లు నిండిన ఓటర్లకు, దివ్యాంగ ఓటర్లకు హోమ్ ఓటింగ్ సదుపాయం కల్పించిందని తెలిపారు. హోమ్ ఓటింగ్ వేయాలనుకునే ఓటర్లు ఫామ్-12డి ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, లేదా సాక్ష్యం యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు. ప్రజా స్వామ్య వ్యవస్థలో అతి కీలకమైన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. కొత్త ఓటర్ల నమోదు కోసం ఎన్నికల సంఘం కల్పిస్తున్న అవకాశాన్ని యువత వినియోగించుకోవాలన్నారు. ఎలాంటి ప్రలోభాలకు తలొగ్గ కుండా ఓటును వినియోగించుకోవాలని, ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి చిన్న ఓబులేసు, లీడ్ బ్యాంకు మేనేజర్ కౌన్సిల్ కిషోర్ పాండే, వివిధ శాఖల అధికారులు, యువత, కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు సైబర్ మోసాల బారిన పడొద్దు : ఎస్పీ

- జిల్లాలో సైబర్ వారియర్స్ టీమ్స్ ఏర్పాటు
- సైబర్ నేరాల నియంత్రణకు జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్‌లకు ప్రత్యేక ఫోన్ నెంబర్లు

నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

దేశంలో పెరిగిపోతున్న టెక్నాలజీకి తగ్గట్టుగానే దేశవ్యాప్తంగా సైబర్ నేరాలు విద్రుంబిస్తున్న నేపథ్యంలో జిల్లాలో సైబర్ క్రైమ్ యూనిట్ ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ తెలిపారు. మంగళవారం ఎస్పీ ఆఫీసులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ సైబర్ నేరాల నియంత్రణకు పోలీస్ శాఖ, బాధితులకు మెరుగైన సేవలు అందించడానికి సైబర్ వారియర్లకి ఒక మొబైల్ ఫోన్‌తో పాటు సిమ్ కార్డ్‌ని అందించామని, జిల్లాలో జరిగే సైబర్ నేరాలను ఎక్కడికక్కడే నియంత్రించేందుకు పోలీస్ స్టేషన్‌ల వారిగా విభాగాలు పనిచేస్తాయన్నారు. సైబర్ కేసుల్లో పూర్తిస్థాయి ఆధారాలు సేకరించి నేరస్తులను గుర్తించడం, నేరగాలకు శిక్ష పడేలా చేయడం, బాధితులకు న్యాయం చేయడమనేది సైబర్ వారియర్స్ ఛాలెంజులా తీసుకోవాలన్నారు. పోలీస్ శాఖలో నియమితులై పూర్తిస్థాయిలో టెక్నాలజీపై పట్టున్న సిబ్బందిని సైబర్ నేరాల నియంత్రణకు ఉపయోగించి, ప్రజలకు త్వరితగతిన సేవలందించేలా ఈ సైబర్ వారియర్స్‌ని తయారు చేశామన్నారు. ఈ సైబర్ వారియర్స్-సైబర్ ఆర్థిక నేరాలు, కంప్యూటర్ వైరస్, ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ, సైబర్ సెక్యూరిటీ ఛాలెంజర్స్ రిస్క్ అండ్ మేనేజ్‌మెంట్, నేషనల్ సైబర్ సెక్యూరిటీ పాలసీ ఆక్ట్, కమ్యూనికేషన్ వ్యవస్థ, ఇంటర్నెట్ డేటా సెంటర్ నెట్వర్కింగ్ వ్యవస్థ, నేషనల్ నాలెడ్జి నెట్వర్క్, ఇన్‌ఫర్మేషన్ ఆడిటింగ్ కంప్లైంట్, క్లిష్టమైన వెబ్ అప్లికేషన్స్, సెక్యూరిటీ రిస్క్, మొబైల్ అప్లికేషన్స్, సోషల్ మీడియా వంటి తదితర అప్లికేషన్స్ మీద శిక్షణ ఇచ్చామన్నారు. జిల్లా పరిధిలో 22మంది సిబ్బందిని సైబర్ క్రైమ్ నేరాలను పరిష్కరించేందుకు కేటాయించినట్లు తెలిపారు. ప్రజలు సైబర్ మోసాల బారిన పడకుండా జాగ్రత్త వహించాలన్నారు. పోలీస్ సిబ్బందికి ఫోన్‌తో పాటు సిమ్ కార్డ్‌ని అందించామన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ సిహెచ్.రామేశ్వర్, కొత్తగా వచ్చిన సైబర్ క్రైమ్ డీఎస్పీ గిరికుమార్, ఇతర సైబర్ వారియర్స్ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.



పోలీస్ స్టేషన్ల వారిగా సైబర్ వారియర్స్ ఫోన్ నెంబర్లు..

అచ్చంపేట-8712659676, అమ్రాబాద్-8712659677, కల్వకుర్తి-8712659678, కొల్లాపూర్-8712659679, లింగాల-8712659680, నాగర్‌కర్నూల్-8712659681, సిద్దాపూర్-8712659682, తిమ్మాజీపేట-9712659683, పెంట్లవెల్లి-8712659684, చారకొండ-8712659685, పదర-8712659686, ఊరుకొండ- 8712659687, ఈగలపెంట-8712659688, పెద్దకొత్తపల్లి-8712659689, బిజినపల్లి-8712659690, బల్మూర్-8712659691, కోడేరు-8712659692, తాడూరు-8712659693, తెలకపల్లి-8712659694, ఉప్పునుంతల-8712659695, వంగూర్-8712659696, వెల్దండ-8712659697.

రైతుల రెండు లక్షల రుణమాఫీ చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు
- వరి పంటకు రూ.500 బోనస్ ఇవ్వాలి

నవతెలంగాణ-అచ్చంపేట

రైతులకు రెండు లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలని, రాష్ట్రంలో వర్షాలు తగ్గుముఖం పట్టడంతో వరి పంట దిగుబడి రానందువలన మద్దతు ధర ఇస్తూ ప్రతి కింటాకు రూ.500 బోనస్ ప్రకటించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో సీపీఐ(ఎం) ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలు అమలు చేసి తీరుతామని చెప్పిన మాట పైన నిలబడాలని, అధికారంలోకి రాంగానే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసి తీరుతామన్న కాంగ్రెస్ ప్రభుత్వం మాటను నిలబెట్టుకోవాలన్నారు. దేశంలో నిరంతరం శ్రమించి వ్యవసాయం చేస్తున్న రైతుల విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకుండా రైతులు పండించే పంటకు మద్దతు ధర ప్రకటించకుండా నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. రైతుల ఆత్మహత్యల నివారణ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ఆత్మహత్యలు నివారించడానికి ప్రత్యేకమైన చర్యలు చేపట్టాలని, స్వామినాథన్ సిఫారసులను అమలు చేయాలని కోరారు. కృష్ణా జలాల్లో ఉన్న నీళ్ల తగ్గుముఖం పట్టడంతో రైతులు వేసుకున్న పంట ఎండలతో ఎండిపోతుందని, అట్లాంటి రైతులను గుర్తించి ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్.దేశా నాయక్, జిల్లా కమిటీ సభ్యులు శంకర్ నాయక్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ వచ్చాకే కరెంటు కష్టాలు, పంట నష్టాలు

- మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

నాగర్‌కర్నూల్ రూరల్ : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశానుసారం జిల్లాలో ఎండిన పంటలకు ఎకరాకు రూ.25వేల నష్టపరిహారం, రూ.500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్‌లో కలెక్టర్‌కు అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గువ్వల బాలరాజు ఇతర పార్టీ నాయకులు వినతి పత్రం అందజేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ నీటి నిర్వాణ విద్యుత్ వైఫల్యం వల్ల పంట నష్టాలకు కారణమని, కరువు నివారించే ప్రయత్నాలు ప్రభుత్వం చేయడం లేదని, దొంగలు పడ్డాక ఆరు నెలలకు కుక్కలు మొరిగినట్లుగా ఉంది సర్కారు తీరు అని దుయ్యబట్టారు. కేఆర్ఎంబీని కేంద్రానికి అప్పగించుటను తప్పని కేసీఆర్ గుర్తు చేశాకే ప్రభుత్వం కళ్లు తెరిచిందని, పొలంబాట పట్టాకే సర్కారు పంటల విషయంలో కళ్ళు తెరిచిందని బీఆర్ఎస్ పోరాటాల వల్ల రైతుల కు కొంత ఊరట లభించిందన్నారు. వంద రోజుల్లో చేస్తానన్న హామీలు వెంటనే అమలు చేయలేక ఉత్తమ్‌కుమార్ ఎలక్షన్ కోడ్ ఉందని చావు కబురు చల్లగా చెబుతున్నారు. వందరోజుల తర్వాతే కోడ్ వచ్చిందని గుర్తుంచుకోవాలన్నారు. చెరువుల్లో ప్రాజెక్టులో నీరు ఉన్న పంటలకు అందివ్వకుండా ఎండ కొడుతున్నారన్నారు. రైతులకు 24గంటలు నాణ్యమైన కరెంటు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయాలు మాని రైతును ఆదుకోవాలని, మేలు చేస్తే మేము వారి మాదిరి అడ్డుకోమని ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేయమన్నా రు. కార్యక్రమంలో పలువురు నాగర్‌కర్నూల్, అచ్చంపేట నియోజకవర్గం ప్రజా ప్రతినిధులు, రైతులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి

నవ తెలంగాణ-కందనూలు

జిల్లా కేంద్రంలో మంగళవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 314వ వర్ధంతిని పురస్కరించుకొని జై గౌడ సంఘం ఆధ్వర్యంలో గౌడ కులస్తులచే ఘనంగా వర్ధంతి నిర్వహించినట్లు జిల్లా మహిళా అధ్యక్షురాలు సోమ ప్రగతి గౌడ్ తెలిపారు. జై గౌడ మహిళా జిల్లా సంఘ సభ్యులచే వర్ధంతిని మున్సిపల్ చైర్మన్ ఎస్.కల్పన భాస్కర్ గౌడ్, జిల్లా అధ్యక్షులు తమటం వెంకటస్వామి గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో సుదర్శన్ గౌడ్, లచ్చ గౌడ్, రమేష్ గౌడ్, నరేష్ గౌడ్, రంజిత్ గౌడ్, అల్వాల వెంకటస్వామి గౌడ్, శంకర్ గౌడ్, జ్యోతి, నిర్మల, స్వప్న, యశోద, సునీత, దివ్య సువర్ణ, లక్ష్మీ, మాధవి, సుమతి, చంద్రకళ, గౌడ కులస్తులు పాల్గొన్నారు.

వెల్దండ : మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో గౌడ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 314వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఘన నివాళి అర్పించి ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మండల గౌడ సంఘం అధ్యక్షుడు వెంకటయ్య గౌడ్, తాలూకా ఉపాధ్యక్షుడు మదన్ గౌడ్, తాలూకా యూత్ ఉపాధ్యక్షుడు విష్ణు గౌడ్, వెల్దండ గ్రామ కమిటీ అధ్యక్షుడు మట్ట ఆంజనేయులుగౌడ్, చెరుకూరు గ్రామ అధ్యక్షుడు రామచంద్ర గౌడ్, గౌడ సంఘ నాయకులు బాలకిష్టయ్య, నిరంజన్ గౌడ్, ఎంఎస్.గౌడ్, కృష్ణగౌడ్, శ్రీను గౌడ్, నాగయ్యగౌడ్, చంద్రకాంత్‌గౌడ్, మల్లేష్‌గౌడ్, పర్వతాలుగౌడ్, రఘుగౌడ్, రవిగౌడ్, ఈశ్వర్‌గౌడ్, పర్వతాలు గౌడ్, శివ గౌడు, పవన్ గౌడ్, భరత్ గౌడ్, శ్రీశైలం గౌడ్, సాయి గౌడ్ పాల్గొన్నారు.

బిజినేపల్లి : తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి, ధీరత్వానికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రతీకగా నిలిచారని గౌడ సంఘం జిల్లా కార్యదర్శి రమణ గౌడ్ కొనియాడారు. మండల కేంద్రంలో మంగళవారం సర్వాయి పాపన్న 314వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో రమేష్ గౌడ్, రాజేందర్ గౌడ్, తిరుపతయ్య, అనిల్ గౌడ్, నరేందర్, శివ శంకర్, భగవంతు గౌడ్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి : మండల కేంద్రంలోని తిలక్‌నగర్ కాలనీలో మంగళవారం మండలం మాజీ సర్పంచ్ శశికళ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 314వ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

రాయిచెడును సందర్శించిన స్పెషల్ ఆఫీసర్

ఉప్పునుంతల : మండలంలోని రాయిచెడు గ్రామాన్ని మంగళవారం గజిటెడ్ స్పెషల్ ఆఫీసర్ కే.నరేందర్ గ్రామ పంచయతీలోని పలు వీధివాడలో కాలి నడకతో వెళ్లి పరిశీలించారు. నూతనంగా వేసిన సీసీ రోడ్లు, తాగునీటి కొరకు ఏర్పాటు చేసిన బోర్ మోటర్‌ని పరిశీలించారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. కాలనీ వాసులను తాగునీటి సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులు తాగునీరు సమస్యలు ఏం లేవన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యాదమ్మ, గ్రామపంచాయతీ వర్కర్లు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి బుగ్గ వెంకటేశ్వర స్వామి దేవాలయ పునర్నిర్మాణ పూజలు

నవతెలంగాణ - తెలకపల్లి

మండల పరిధిలోని పెద్దపల్లి గ్రామంలో కొలిచిన వారికి కొంగుబంగారంగా విలసిల్లుతున్న బుగ్గ వెంకటేశ్వర స్వామి పురాతన దేవాలయ పునర్నినిర్మాణం ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు మంగళవారం తెలిపారు. ఈ నెల 3న పూర్ణాహుతి పూజా కార్యక్రమం, 4న హోమం నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు ప్రజలు హాజరై విజయవంతం చేయాలని వారు ఈ సందర్భంగా కోరారు.

ఫీల్డ్ అసిస్టెంట్ల వేతనాలు చెల్లించాలి

- వ్య.కా.సం. జిల్లా నాయకులు

కందనూలు : గత 4 నెలలుగా ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ల వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని వెంటనే విడుదల చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు నాగపూర్ మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మండలంలోని నల్లవెల్లి గ్రామంలో ఉపాధి కూలీల సమస్యలను ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు నెలలుగా వేతనాలు లేకపోవడంతో ఫీల్డ్ అసిస్టెంట్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో అనేక మందికి ఉపాధి హామీ పథకం ద్వారా పనులు కల్పిస్తున్న వారికే వేతనాలు లేకపోవడం దుర్మార్గమన్నారు. గ్రామాలలో ప్రభుత్వ పథకాలు అమలు కావాలంటే ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు ముఖ్యమని అటువంటివారిని రాష్ట్ర ప్రభుత్వం వేతనాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేయడమే అన్నారు. వారికిచ్చే గౌరవ వేతనాన్ని కూడా ప్రభుత్వ ఉద్యోగులతో పాటు కాకుండా ఇన్ని నెలల పాటు పెండింగ్‌లో ఉంచడం హాస్యస్పదమన్నారు. ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లకు కూడా ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా ఒకటో తారీకుకే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అశోక్, రాములు, ఆంజనేయులు, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

మామిడి రైతులకు న్యాయం చేయాలి : కేవీపీఎస్

నవతెలంగాణ-పెంట్లవెల్లి

మండలంలోని గోపులాపురం గ్రామానికి చెందిన సులిగిరి లక్ష్మయ్య, రాములమ్మ పొలంలో దుండ గులు అగత్యానికి పాల్పడ్డారు. దాదాపుగా మూడెకరాల పొలంలో 120 చెట్లకు గత గురువారం అర్ధరాత్రి రెండు గంటల సమయంలో మామిడి చెట్లకు గడ్డి మందులు పిచికారి చేయడం ద్వారా చెట్లు శిథిలావస్థకు చేరాయి. తమకు న్యాయం చేయాలని, అగత్యానికి పాల్పడిన వ్యక్తుల పై కఠినమైన చర్యలు తీసుకోవాలని బాధితులు సులిగిరి లక్ష్మయ్య, రాములమ్మ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వాళ్లు పెంట్లవెల్లి అంబేద్కర్ చౌర స్తాలో నిరసన తెలుపుతూ కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు హనుమంతు, మండల వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు గోపాల్ మాట్లాడుతూ అగైత్యానికి పాల్పడిన వ్యక్తులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసును నమోదు చేసి వారిపై కఠినమైన చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని వారు కోరారు.

ఇఫ్తార్ విందులో .. ఎమ్మెల్యే



ఊట్కూర్ : మండలంలోని పగిడిమారిలో కాంగ్రెస్ నాయకులు అలీమ్ మంగళవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు విగ్నేశ్వర్ రెడ్డి , గోవర్ధన్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బండారు ఉత్సవాలో మాజీ ఎమ్మెల్యే..

ఊట్కూర్ మండలంలోని పెద్ద జట్రం గ్రామంలో మంగళవారం నిర్వహించిన ఎల్లమ్మ బండారు ఉత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మక్తల్ మాజీ ఎమ్మెల్యే



చిట్టెం రామ్మోహన్ రెడ్డి, టీ ఎస్ టీపీసీ మాజీ చైర్మన్ దేవరి మల్లప్పలు వారికి తీర్థ ప్రసాదాలు అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు, స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు , కురువ కులస్తులు , భక్తులు పాల్గొన్నారు.

శాంతిభద్రతలపై భరోసా కల్పించేందకు కవాతు : సీఐ



కోస్గి : గ్రామీణ ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రజలకు భద్రత కల్పించేందుకు పోలీసు కవాతు చేపట్టామని సీఐ సోమనరసయ్య అన్నారు. మంగళవారం నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు.. మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన కొత్తపల్లి, చంద్రవంచ గ్రామాలలో సాయుధ బలగాలు, పోలీసులు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎలక్షన్స్ సందర్భంగా ప్రజలు ధైర్యంగా, స్వేచ్ఛగా తమఓటు హక్కు వినియోగించుకునే విధంగా ప్రజలకు భద్రతా, భరోసా కల్పించేందుకు కేంద్ర సాయిధ పోలీస్ బలగాలచే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించమన్నారు. పార్లమెంట్ ఎలక్షన్‌కు సంబంధించిఅన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగి ంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సాయుధ, పోలీస్ బలగాలు తదితరులు పాల్గొన్నారు.

ఓటుహక్కును వినియోగించుకోవాలి

- అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఓటు హక్కు దరఖాస్తు చేసుకొని, ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అపూర్వ చౌహాన్ సూచించారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు స్వీప్ కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని కృష్ణవేణి చౌరస్తా నుంచిపాత బస్టాండ్ వరకు నిర్వహించిన 5కె రన్ కార్యక్రమాన్ని జిల్లా అదనపు కలెక్టర్ జెండా ఊపీ ప్రారం భించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మా ట్లాడుతూ ఓటర్లు ఎన్నికలలో ఓటు హక్కు వినియో గించుకోవాలని, ప్రజలలో చైతన్యం కలిగించేందుకు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు.. ఐ ఓట్ ఫర్ షుఉర్ అనే నినాదంతో 5కే రన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో పౌరులందరికీ సమాన ఓటు హక్కును కల్పించడం జరిగిందన్నారు. జాతి, కులం, మతం ఆధారంగా కాకుండా అభివృద్ధి, ప్రగతి ప్రాతిపదికన పనిచేసే ప్రభుత్వాలను ఎన్నుకోవడానికి ఓటు హక్కు గొప్ప అవకాశమని చెప్పారు. జిల్లాలో ఓటింగ్ శాతం పెరిగేలా ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ముఖ్యంగా కళాశాలలో చదువుకునే విద్యార్థినీ, విద్యార్థులు ఏప్రిల్ 15 వరకు ఫామ్ - 6 ద్వారా తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని సూచించారు. జిల్లాలో స్వీప్ కార్యక్రమాలు నిర్వహించి ప్రతి ఒక్కరిని ఓటర్‌గా నమోదు చేయించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. విద్యాసంస్థల్లోనూ ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో విద్యార్థులు తమ తల్లిదండ్రులకు ఓటు ప్రాధాన్యతను వివరించే వీలుపడుతుందన్నారు. 18 సంవత్సరాల నిండిన వారందరూ మే మూడవ తేదీ వరకు ఓటు హక్కును వినియోగించుకునేలా దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉందన్నారు. వచ్చే లోక్ సభ ఎన్నికల్లో కొత్త ఓటర్లు, ముఖ్యంగా యువత ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు . అనంతరం పాత బస్టాండ్ నందు జిల్లా



అధికారులు, బీ.ఎల్.ఓలు,మున్సిపల్ సిబ్బందితో ఓటు హక్కు వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామ్ చందర్, స్వీప్ నోడల్ అధికారి రమేష్ బాబు, గద్వాల తహసీల్దారు వెంకటేశ్వర్లు, డీఆర్డీఓ నర్సింగరావు, మున్సిపల్ కమిషనర్ శంకర్ సింగ్, జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు నాయక్, బీసీ, ఎస్సీ సంక్షేమ అధికారిణి శ్వేత ప్రియదర్శిని, డీవైఎస్ఓ ఆనంద్, , అధికారులు, యువత, విద్యార్థులు పాల్గొన్నారు.

పంట నష్ట పరిహారం చెల్లించాలి

- పంటలకు మద్దతు ధరతో పాటు క్వింటాల్ కు రూ.500 అదనంగా ఇవ్వాలి
- కలెక్టర్‌కి వినతి పత్రం అందజేసిన గద్వాల, అలంపూర్ ఎమ్మెల్యేలు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

కరువు నెలకొన్న గ్రామాల్లో పంట నష్టం వివరాలు సేకరించడం ,పంటలకు మద్దతు ధరకు అదనంగా క్వింటాల్ కు రూ.500 చెల్లించాలని గద్వాల, అలంపూర్ ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, విజయుడు మంగళవారం కలెక్టర్ బీ.ఎం సంతోష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ జిల్లాలో అనేక గ్రామాల్లో పంటలకు నీరందక ఎండిపోతున్నాయని, చేతికొచ్చే దశలో పంటలు ఎండిపోయి నష్టపోవడంపై రైతాంగానికి ఆందోళన కలిగిస్తున్నదని అన్నారు. వెంటనే గ్రామాల వారీగా పంటల నష్టాన్ని అంచనా వేయడానికి అధికారుల బృందాలను నియమించి యుద్ధ ప్రాతిపదికన నివేదికలు తెప్పించుకోవాలని విజ్ఞప్తి చేశారు. గ్రామాల వారీగా వచ్చిన పంట నష్టం వివరాలను ప్రభుత్వానికి పంపి ఎకరాకు రూ.25 వేల నష్టపరిహారం చెల్లించేలా చర్యలు చేపట్టాలని కోరారు. వరితో పాటు వివిధ పంటలకు మద్దతు ధరకు అదనంగా రూ.500 రూపాయలు చెల్లిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిందని, ఖరీఫ్ నుంచే ఈ బోనస్ చెల్లింపు ను అమలు చేస్తామని చేయలేదన్నారు.యాసంగి పంటలకు బోనస్ చెల్లించేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు ప్రతాప్ విజయ్ రాజారెడ్డి, జెడ్పిటిసి రాజశేఖర్, ప్రభాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, కౌన్సిలర్స్ మురళి, నాగిరెడ్డి, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షులు గోవిందు ధరూర్ మండల పార్టీ అధ్యక్షుడు డి.ఆర్ విజయ్, గద్వాల మండలం పార్టీ అధ్యక్షులు రాముడు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రమేష్ నాయుడు, హనుమంతు నాయుడు, రాధాకృష్ణారెడ్డి, సతీష్, ప్రభాకర్ గౌడ్,రిజ్వాన్, నవీన్ రెడ్డి కురుమన్న, నర్సింహులు , వాసు, తిక్కన్న, మేస్త్రి తిమ్మప్ప, మధు, గంజి పేట రాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇక్కడ వృథా.. అక్కడ వ్యథ

- పట్టించుకోని అధికారులు



మరికల్ : మరికల్ మండల కేంద్రంలో గజ్జలమ్మ గడ్డ, రెండవ వార్డులో మిషన్ భగీరథ ద్వారా వస్తున్న నీటిని కాలనీవాసులు కుళాయిలకు గేట్ వాల్ లేకపోవడంతో నీరు వృథాగా పోతున్నది. రాష్ట్రంలో వర్ష ప్రభావం పరిస్థితులు నెలకొనడంతో జిల్లాల వారీగా కలెక్టర్‌లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నీటి సమస్యను నివారించడానికి చర్యలు చేపట్టాలని ఆదేశాలు చేస్తుంటే దానికి భిన్నంగా మరికల్ మండల కేంద్రంలో నీటిని వృథాగా వదులుతూ, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. మరోపక్క అశోక్ నగర్ కాలనీలో గత మూడు రోజుల నుంచి నల్ల నీరు రాకపోగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒక వీధిలో నీటికి కష్టాలు ఉన్న, మరో వీధిలో వృథాగా నీళ్లు పోతున్నాయి. ఈ విషయమై సంబంధిత అధికారులు చొరవ తీసుకుని వృథాగా పారుతున్న నీటి కొళాయిలకు గేట్‌వాల్వ్ బిగించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. మండల కేంద్రంలో అన్ని కాలనీలకు రోజు నీటిని సరఫరా చేయాలని పట్టణ ప్రజలు కోరుచున్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



నారాయణపేటటౌన్ : నారాయణపేట మండలంలోని లక్ష్మీపూర్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తోటి ద్యార్థులకు విద్యాబోధన చేశారు. ప్రధానోపా ధ్యాయు లుగా బిందు, జిల్లా కలెక్టర్‌గా శివారెడ్డి, జిల్లా విద్యాధికారిగా నవీన్ కుమార్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులుగా పూజ, పవిత్ర, ప్రనీత, కావేరి, శిరీష, బీరమ్మ, మహేష్, వెంకటేష్, శివ శంకర్‌లువ్యవహరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, అంగన్వాడీ టీచర్లు, పూర్వ విద్యార్థులు, పాఠశాల ప్రధానో పాధ్యాయులు యాదగిరి జనార్దన్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం శ్రీనివాస్, సంధ్య, అక్షిత తదితరులు పాల్గొన్నారు.

రేపు మండల సర్వసభ్య సమావేశం

ఉట్కూర్ : స్థానిక ంండల పరిషత్ కార్యాలయంలో గురువారం మధ్యాహ్నం 2 గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో మంగళవారం తెలిపారు. ఈ సమావేశానికి ప్రభుత్వ శాఖల అధికారులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

రూ.11.54 లక్షలు సీజ్



జోగులాంబ గద్వాల : లోక్ సభ ఎన్నికల కోడ్‌లో భాగంగా జిల్లా సరి హద్దు చెక్ పోస్టు లలో విస్తృతంగా పోలీసులు వాహనాల తనిఖీలు చేపడుతున్నట్లు ఎస్పీ రితిరాజ్ తెలిపారు. మంగ ళవారం ఉండవల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో పుల్లూరు చెక్ పోస్టు దగ్గర పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో ఎలాంటి రశీదులు లేని రూ.11లక్షలు, కేటీదొడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో నందిన్నే చెక్ పోస్టు దగ్గర జరిపిన వాహన తనిఖీల్లో రూ.54 వేలు సీజ్ చేయడం జరిగిందని వీటిని పంచనామా అనంతరం జిల్లా ఎన్నికల గ్రీవెన్స్ రిడ్రెసెల్ కమిటీకి అప్పగించనున్నట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున జోగుళాంబ గద్వాల్ జిల్లా పరిధిలో ఎవరైన రూ.50 వేలకు మించి ఎక్కువ డబ్బులను తీసుకువెళ్లరాదని, ఒక వేళ తీసుకెళ్తే తగిన రశీదులు , పత్రాలువాటి వివరాలు వెంట తీసుకెళ్ళాలని ఎస్పీ సూచించారు.

చైర్మన్‌కు ఘన సన్మానం

మక్తల్ : తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్‌గా ఎంపికైన కల్వ సుజాతను నారాయణపేట జిల్లా ఆర్యవైశ్య మహిళా విభాగం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సత్కరించారు. హైదరాబాద్ ఆర్యవైశ్య మహసభ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహిళా విభాగం అధ్యక్షురాలు కొత్త మీరాబాయి, కోశాధికారి అగ్గర్ రేఖ ఆధ్వర్యంలో మక్తల్ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత మాట్లాడుతూ... ఆర్యవైశ్యుల సంక్షేమం కోసం తనవంతు కృషి చేస్తానన్నారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహిళా విభాగం సభ్యులు వడ్వాట్ సుజాత, లంకాల సుజాత, స్వప్న, ఉమారాణి పాల్గొన్నారు.

టెంట్లు, ప్రథమ చికిత్స కిట్లు అందుబాటులో ఉంచాలి

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్



నారాయణపేటటౌన్ : ఉపాధి హామీ పని ప్రదేశాల్లో కూలీలకు నీడ కోసం టెంట్లు,ప్రథమ చికిత్స కిట్స్ అందుబాటులో ఉంచాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ డిమాండ్ చేశారు. మంగళవారం నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల పరిధిలోని గత్ప , మద్దేల్ బీడు గ్రామాలను మండల కార్యదర్శి శివకుమార్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధి హామి పనిచేస్తున్న కూలీలకు 6 వారాలుగా బిల్లులు రావడంలేదని అన్నారు. వెంటనే ప్రభుత్వం బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశాల్లో నీడ లేక ఎండాకాలం కూలీలు వడగా ల్పులకు గురై ప్రమాద బారిన పడే అవకాశం ఉందని అన్నారు. వెంటనే ప్రభుత్వం నీడ కోసం టెంట్లు, ప్రథమ చికిత్స కిట్స్ అందుబాటులో ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూ లీలు మెట్లు చంద్రారెడ్డి, జైపాల్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, తిప్పన్న, రాజేశ్వరమ్మ, ఆశమ్మ మొగులమ్మ ఫీల్డ్ అసి స్టెంట్లు పద్మప్ప, బాలప్ప తదితరులు పాల్గొన్నారు.

అయోడిన్ కలిగిన ఉప్పునే వాడాలి : డాక్టర్ స్రవంతి



ఊట్కూర్‌లో..

ఊట్కూర్ : అయోడిన్ కలిగిన ఉప్పుని వాడాలని, ఉప్పులో అయోడిన్ శాతం లోపించడంతో పిల్లల పెరుగుదల లోపం బుద్ధిమాంద్యం, చనిపోయి పుట్టడం మానసిక బలహీనత ఏర్పడే అవకాశాలు ఉన్నాయని డాక్టర్ స్రవంతి అన్నారు. మంగళవారం మండలంలోని కొల్లూరు గ్రామంలోని ఎంపీ యూపీఎస్ పాఠశాల , అలాగే మండల కేంద్రమైన ఉట్కూరులోని ఉర్దూ మీడియం ఎంపీ యూపీఎస్ పాఠశాలలో అయోడిన్ లోపం వల్ల వచ్చే రుగ్మతలపై అవగాహన కల్పించారు. మూత్ర పరీక్ష లు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ స్రవంతి , ఆరోగ్య విస్తరణ అధికారి విజయకుమార్ మాట్లాడుతూ అయోడిన్ కలిగి ఉన్న ఉప్పుని వాడాలని అవగాహన కల్పించారు . ఈ సందర్భంగా ఆరు నుంచి 12 సంవత్సరాల్లోపు విద్యార్థులు వారి ఇంట్లో వాడే ఉప్పులో అయోడిన్ శాతం ఎంత ఉందని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలాజీ రావు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. అలాగే మండలంలోని ఎంపీ యూపీఎస్ పాఠశాలల్లో డాక్టర్ బాలాజీ ప్రోగ్రాం అఫీసర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అయోడిన్ టెస్ట్ చేశారు. విద్యార్థులు తమ ఇంటిలో వాడే ఉప్పు నమూనాలను తీసుకొని అయోడిన్ టెస్ట్‌తో పాటు, యూరిన్ టెస్ట్ చేసి విద్యార్థులకు రోజువారీ జీవితంలో ఉప్పు వినియోగం చేసే విధానంపై తగు సలహాలు, సూచనలుచేశారు. వైద్యులు బాలాజీ మాట్లాడుతూ నిత్య జీవితంలో ఉప్పు వినియోగం తగిన మోతాదులోనే ఉండాలని, అతిగా వాడితే అనేక రకాలైన వ్యాధులకు గురి కావాల్సి వస్తుందన్నారు. నేడు 90మంది విద్యార్థిని, విద్యార్థులకు అయోడిన్, యూరిన్ టెస్టులు చేశారు. విటి రిపోర్ట్స్ వచ్చిన వెంటనే అందుకు అనుగుణంగా అయోడిన్ లోపం ఉన్న విద్యార్థులకు తగు మందులు, చికిత్స అందించనున్నట్లు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో వైద్య శాఖ పర్యవేక్షకులు మనిమాల, ఆరోగ్య కార్యకర్తలు కవిత , మహేశ్వరి , ఆశా వర్కర్లు , విద్యార్థులు , పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి, డాక్టర్ నరేందర్, డాక్టర్ సాయిరాం వైద్యశాఖ ఏఎన్ఎం మంజుల, ఉపాధ్యాయులు పద్మ సునీత, వెంకటప్ప, సుజాత, సలాం, లియాకత్, ఆంజనేయులు, శ్రీనివాస్, ఆశా వర్కర్లు మంజుల, సాబెరా బేగం పాల్గొన్నారు.

మక్తల్ :మక్తల్ మండలంలోని సంగంబండలో ప్రాథమిక కొన్నత పాఠశాలలో మంది బాలికలకు 45 మంది బాలురకు అయోడైజ్డ్ లోపం ఉన్న ఉప్పును ఉపయోగించరాదని తెలుపుటకు "లినేషనల్ అయోడిన్ డిఫిషియన్సీ డిజార్డర్స్ కంట్రోలర్ ప్రోగ్రాంలి "లో భాగంగా బాలబాలికలకు ఉప్పు, మూత్ర పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమాన్ని నారాయ ణపేట జిల్లా డీ ఎం హెచ్ ఓ డాక్టర్ సౌభాగ్య లక్ష్మీ ఆదేశాను సారం డాక్టర్ మల్లికార్జున్, ఏఎన్ఎం సుజాత , ఆశావర్కర్లు , ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు వెంక ట్రాములు, రాజి రెడ్డి, పరమేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

నారాయణపేటటౌన్ : నారాయణపేట పట్టణం లో (ఎన్ఐడీడీసీపీ) జాతీయ అయోడిన్ లోపం వలన విద్యార్థులలో గాయిటర్ వ్యాధి నిర్ధారణ, పరీక్ష వైద్య శిబిరం స్థానిక ప్రభుత్వ ఎయిడెడ్ దయానంద్ విద్యా మందిర్ ఉన్నత పాఠశాలలో మంగళవారం 6 సంవత్సరల నుంచి 12 సం లోపు గల విద్యార్థినీ, విద్యార్థులకు ఇంటి నుంచి వారు వాడుకునే ఉప్పును తెప్పించి 45 మంది బాల బాలికలకు వారు వాడుకునే ఉప్పును సేకరించి పరీక్షించి, కంఠంలో గాయిటర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి ప్రతి 10మంది విద్యార్థుల మూత్రాన్ని సేకరించి పరీక్ష నిమిత్తం లేబలేటర్‌కు పరీక్షల నిమిత్తం పంపించారు. నిత్య జీవితం లో ఉప్పు ప్రాముఖ్యత, అందులోని అయోడిన్ పదార్థం విశిష్టత గూర్చి.. మనుషులలో గాయిటర్ వ్యాధి లక్ష ణాలు, లాభ నష్టాలపై యూపీహెచ్‌సీ వైద్యాధికారి నరసింహారావు సగరిఅవగాహన కల్పించారు. ఈ శిబిరంలో పాఠశాల ప్రధానోపద్యాయులు కే.నారాయణ, ఉపాధ్యాయ బృందం, ఏఎన్ఎం లు డీ. పుష్ప, సరస్వతి, రామేశ్వరి, పుష్పలత పాల్గొన్నారు.



మక్తల్‌లో..



నారాయణపేటటౌన్‌లో..

అనుమతులు లేకుండా.. ఒండ్రుమట్టి తరలింపు





నారాయణపేటటౌన్ : నారాయణపేట పట్టణ శివారులోని కొండారెడ్డి పల్లి చెరువు నుంచి అనుమతులు లేకుండా రెవెన్యూ అధికారుల పేర్లు చెప్పి ఒండ్రు మట్టిని టిప్పర్ల ద్వారా తరలిస్తున్నారు. ఒండ్రు మట్టి తరలించడానికి టిప్పర్ల డ్రైవర్లను అనుమతులు ఉన్నాయా అని విలేకరులు అడగగా తహసీల్దార్, నాయబ్ తహసీల్దార్ పేర్లు పేర్కొంటున్నారు. నాయబ్ తహసీల్దార్‌ని వివరణ అడుగగా ప్రభుత్వానికి ఏమైనా చలాన్ ద్వారా డబ్బులు అప్పజెప్పారని అడిగినచో సరైన సమాధానం చెప్పక దాటవేశారు. తహసీల్దార్‌ను అడుగండని సమాధానం ఇచ్చారు. చెరువులోని పొలం యజమానులు ఒండ్రు మట్టిని తరలించవద్దని, ఆ టిప్పర్ల డ్రైవర్లను తెలుపుచున్నా కూడా దౌర్జన్యం చే ఒండ్రు మట్టి తరలిస్తున్నారని పట్టా పాస్ బుక్ గల యజమానులు వాపోయారు. ఏది ఏమైనాను ఇటు పట్టాదారులకు ప్రభుత్వానికి నష్టం కలిగిస్తూ సొంత లాభాల కోసం ఒండ్రు మట్టిని తరలించడం సరైనది కాదని పట్టా పాస్ బుక్ గల యజమానులు వాపోతున్నారు.

సైబర్ నేరాలపై తక్షణమే స్పందించాలి : ఎస్పీ



జోగులాంబ గద్వాల : సైబర్ నేరాలకు గురైన బాధితుల నుంచి ఫిర్యాదు అందిన వెంటనే పోలీస్ స్టేషన్ ల వారీగా నియ మించిన సైబర్ వారియర్స్ తక్షణమే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ఎస్పీ రితిరాజ్ పోలీస్ సైబర్ వారియర్స్ అధికా రులను ఆదేశించారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని సమావేశపు హాల్‌లో ఎస్పీ పోలీస్ స్టేషన్ ల వారీగా నియమించిన సైబర్ వారియర్స్‌తో సమావేశమై జిల్లాలో జరు గుతున్న సైబర్ నేరాలు, ప్రజలు మోసపోతున్న తీరు, నమోదైన కేసులలో ఫ్రీజ్ అయిన అమౌంట్, పోగొట్టుకున్న అమౌంట్ బాధితులకు తిరిగి అందజేసేందుకు తీసుకుంటున్న చర్యలపై ఎస్పీ సమీక్ష సమావేశం నిర్వ హిం చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కాలానుగుణంగా పెరు గు తున్న సైబర్‌నేరాలను అరికట్టేందుకు సైబర్ వారియర్స్ తమ పోలీస్ స్టేషన్‌ల ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. బ్యాంక్ అధికా రులు ఎవరూ అకౌంట్, ఓటీపీ వివరాలు అడుగరు అనే విషయాలను, ఎలక్ట్రిసిటీ డిపార్ట్ మెంట్ ఎవరూ కూడా పెండింగ్ బిల్లులు కట్ట మని ఫోన్ చేయరనే విషయాలను అవగాహనా కార్యక్రమాలలో ప్రజలకు తెలియ జేయాలని సూచించారు. ఫేస్‌బుక్, ఇన్‌స్ట్రగ్రాంలలో వచ్చే యాడ్స్ ను నమ్మి అందులో ఉంచిన మొబైల్ నంకు కాల్ చేయడం ద్వారా మన మొబైల్స్‌లో ఉన్న సమచారం సైబర్ నేరగాళ్లకు చేరుతుందని ఈ విషయన్ని గ్రహిం చాలని ప్రజలకు సూచించారు.


సైబర్ వారియర్స్‌కు మొబైల్స్ ఫోన్‌ల అందజేత..

సైబర్ నేరాలకు గురైన బాదితులకు సైబర్ వారియర్స్ మరింత అందుబాటులో ఉండేందుకు ఎస్పీ సైబర్ వారియర్స్‌కు మొబైల్ ఫోన్స్ అందజేశారు. బాదితులు సైబర్ నేరాలకు గురైనప్పుడు ఫిర్యాదు చేయడానికి, తమ కేసు స్టేటస్ తెలుసుకునేందుకు ఈ మొబైల్స్ నం లు ఎంతగానో ఉపయోగపడతాయని, బాదితులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సైబర్ నేరాలకు గురైన బాదితులు తక్షణమే 1930కు కాల్ చేస్తే వారు NCRP portal (www.cyber-crime.gov.in%) కంప్లైంట్ రెస్ చేయడం జరుగుతుందని, ఆ సమ యంలో చాలా సందర్భాలలో ఆ నం బిజీ వస్తుంది, ఇలాంటి సందర్భాలలో వారి కాల్స్ సంభందిత పోలీస్ స్టేషన్ లో సైబర్ వారియర్స్ కు కేటా యించిన మొబైల్ నంబర్‌కు ఆటోమేటిక్ గా కనెక్ట్ అవుతుందన్నారు. అలాగే సైబర్ నేరంకు సంబందించిన కేసు స్టేటస్ ను బాదితులు అయా పోలీస్ స్టేషన్ సైబర్ వారియర్ నంబర్‌కు కాల్ చేసి తెలుసుకోవచ్చునని తెలిపారు.

పోలీస్ స్టేషన్‌ల వారీగా సైబర్ వారియర్స్ మొబైల్ నెంబర్లు

అలంపూర్ -8712663000, గద్వాల్ టౌన్ -8712665222 , అయిజ -8712665252, రాజోలి -8712665333, మనోపాడ్ -8712665353, శాంతి నగర్ - 8712665430, కేటీదొడ్డి 8712665431, ఉండవల్లి 8712665433, ఇటిక్యాల 8712665434 , ధరూర్ 8712665435, గద్వాల్ రూరల్ -8712665436, గట్టు 8712665437, కోదండ పూర్ 8712665438, మల్దకల్ 8712665459, ఈ సమీక్షలో జిల్లా అదనపు ఎస్పీ . గుణ శేఖర్, సైబర్ సెల్ ఇన్స్పెక్టర్ రాజు అయా పోలీస్ స్టేషన్‌ల సైబర్ వారియర్స్ పాల్గొన్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని ..
ఉద్యోగి మృతి



ఉండవల్లి : అల్లంపూర్ చౌరస్తా 44వ జాతీయ రహదారి ఫ్లై ఓవర్ బ్రిడ్జిపై గుర్తుతెలియని వాహనం ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ప్రభుత్వ ఉద్యోగి విజయ భానుమూర్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన చోటుచేసుకున్నది. వివరాల్లోకి వెళ్తే.. కర్నూలు వైపుకు ఆంధ్రప్రదేశ్లోని వైపుకు వెళుతున్న ద్విచక్ర వాహనం ఫ్లై ఓవర్ బ్రిడ్జి మీదనుంచి వెళుతుండగా గుర్తుతెలియని వాహనం వెనుక నుంచి ఢీకొన డంతో రోడ్డు మీద పడి మృతి చెందినట్లు పోలీసులు వెల్లడించారు. ఇతను గతంలో ఉండవల్లిలో వీఆర్వో గా పనిచేసినట్లు అధికారులు బదిలీపై వెళ్లడం వాటిల్లో గద్వాల జిల్లాలో నీ ఎం ఎ ఎల్ డి డిగ్రీ కాలేజీలో విధులు నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఈయనది క్యాతురు గ్రామం అలంపూర్ మండలం భార్యతో పాటు పిల్లలు ఉన్నారు.

అన్నదానం

క్రిష్ణా : యుగాది పండుగ సందర్భంగా శ్రీశైలానికి పాదయాత్రగా తరలివచ్చే భక్తులకు ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శ్రీశైల మల్లికార్జున సేవ ట్రస్ట్ సభ్యులు తెలిపారు. తెలంగాణ, కర్ణాటక రాష్ట్రం ఇతర రాష్ట్రం నుంచి వచ్చే భక్తులకు ఈ నెల 1వ తారీకు నుంచి10వ తారీకు వరకు శ్రీశైలంలోని కైలాసం ద్వారం దగ్గర పది రోజులపాటు నిత్య అన్నదాన కార్యక్రమంతో పాటు వైద్య సేవలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మంగళవారం అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ నాయకులు సిద్ధార్థ రెడ్డి హాజరై భక్తులకు అన్నదానం చేశారు. శ్రీశైల మల్లికార్జున కృష్ణ మండల సేవా ట్రస్ట్, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, నాగేంద్ర కుస్సీ, హిందుపూర్ నరసరేడ్డి, సోమ సంతోష్, కృష్ణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

బొలెరో వాహనం బోల్తా..



ధరూరు : జోగులాంబ గద్వాల జిల్లాలోని ధరూర్ మండల కేంద్రంలో మంగళవారం తెల్లవారుజామున ధరూర్ నుంచి మూడు కిలోమీటర్ల దూరంలో వార చర్లకు స్టేజి అందుబాటులో దగ్గరలో టమోటా లోడ్‌తో వెళుతున్న బొలేరా వాహనం అదుపు తప్పి బోల్తా పడింది. వాహనం డ్రైవర్ గాయాలతో బయటపడినట్లు కుటుంబసభ్యులు తెలిపారు.